పుర పోరుకు సన్నాహాలు

చీరాల అర్బన్: స్థానిక సంస్థల ఎన్నికలకు యంత్రాంగం సిద్ధమవుతోంది. జిల్లాలో బాపట్ల, చీరాల, రేపల్లె పురపాలిక సంఘాలు ఉన్నాయి. బాపట్ల మున్సిపాలిటీలో సమీప గ్రామాల విలీనంపై న్యాయస్థానంలో కేసు నడుస్తోంది. ఇక్కడ ఎన్నికలు జరిగే అవకాశం కనపడటం లేదు. ఇక చీరాల, రేపల్లెలో జరగనున్నాయి. ఇటీవల ఆయా అధికారులు పోలింగ్‌స్టేషన్ల పరిశీలనతో పాటు ఓటర్ల జాబితా సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇక్కడ ఎన్నికల సందడి మొదలైంది. ఈ రెండింటిలో మార్చితో పాలకవర్గం గడువు ముగియడంతో ప్రస్తుతం ప్రత్యేకాధికారుల పాలన సాగుతోంది. ● చీరాలలో ఈసారి ఎన్నికల్లో ముక్కోణపు పోటీ ఉంటుందనే అభిప్రాయాన్ని రాజకీయ నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. తెదేపా, వైకాపాతో పాటు కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలో ఉండనున్నారు. ఛైర్మన్ ఎన్నిక ప్రత్యక్ష పద్ధతిలో ఉండటంతో దీటైన అభ్యర్థిని రంగంలోకి దించాలనే ఆలోచనలో పార్టీలు ఉన్నాయి. దీనిపై అంతర్గతంగా సర్వే సైతం నిర్వహిస్తున్నట్లు సమాచారం. ● ఆశావహుల్లో కనీసం ముగ్గుర్ని ఎంపిక చేసి వారి బలబలాలు, ప్రజల్లో ఉన్న సానుకూలత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని తుదిగా ఒకరిని ఎంపిక చేసే ఆలోచనలో పార్టీ నేతలున్నారు. తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయడానికి చాలా మంది ఉత్సాహంగా ఉన్నారు. రేపల్లెలో తెదేపా, వైకాపా అభ్యర్థులు పోటీలో నిలబడనున్నారు. దీనికి తోడు వార్డుల సంఖ్య పెరగడంతో పోటీ చేయడానికి చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. ● చీరాల్లో గతంలో 33 వార్డులు ఉన్నాయి. ఇప్పుడు ఆ సంఖ్య 44కు చేరింది. రేపల్లెలో 28 నుంచి 36కు పెరిగాయి.

ప్రతిభ గుర్తించి.. ప్రోత్సాహకం అందించి

క్రీడాకారుడు శివారెడ్డికి చెక్కు అందిస్తున్న నాయకులు

తిరుపతి క్రీడలు, న్యూస్‌టుడే: అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రూ.8.80 కోట్ల నగదు ప్రోత్సాహకాలను వారివారి ఖాతాల్లో జమ చేశారు. తిరుపతిలో జరిగిన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు కొల్లు రవీంద్ర, రాంప్రసాద్‌రెడ్డి, శాప్ ఛైర్మన్ రవినాయుడు తదితరులు పాల్గొని చెక్కులు అందజేశారు. ఖోఖో ప్రపంచకప్‌లో మెరిసిన బాపట్ల జిల్లాకు చెందిన శివారెడ్డి రూ.22.50 లక్షల చెక్కు అందుకున్నారు.

తీరం ఎక్కడో.. గమ్యం ఏమిటో..?

> డాక్టరు బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు జెట్టి నుంచి ఈనెల 3న వేటకు వెళ్లిన బోటు గల్లంతు అయింది. జాలర్ల ఆచూకీ తెలుసుకోవడం అధికారులకు కష్టంగా మారింది. బోటుకు ట్రాన్స్‌పాండర్ లేకపోవడంతో ఎక్కడున్నారో.. ఏమయ్యారో అన్న ఆందోళన అందరిలో నెలకొంది. మత్స్యకారులు అష్టకష్టాలు పడి చివరికి పశ్చిమ బెంగాల్ తీరానికి చేరుకున్నారు.

> సముద్రంలో చేపల వేటకు వెళ్లిన సమయంలో అనుకోని ప్రమాదం జరిగితే బోట్లు దారి తప్పి, మత్స్యకారుల ఆచూకీ గల్లంతవుతోంది. ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్‌పాండర్లను ఏర్పాటు చేయిస్తోంది. వీటివల్ల బోటు ఎక్కడుందో ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలుంది. కానీ చాలామంది ట్రాన్స్‌పాండర్ల వినియోగానికి ఆసక్తి చూపడం లేదు.

బోటుకు ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్‌పాండర్

న్యూస్‌టుడే, చీరాల అర్బన్, వైకుంఠపురం

జిల్లాలోని తీరప్రాంత మండలాలైన రేపల్లె, బాపట్ల, కర్లపాలెం, నిజాంపట్నం, పీవీపాలెం, చీరాల, వేటపాలెం, చిన గంజాం పరిధిలో దాదాపు 63 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. సుమారు రెండు లక్షల మంది గంగపుత్రులు జీవిస్తున్నారు. వీరి ప్రధాన వృత్తి చేపల వేట. వేటకు వెళ్లేవారి జాలర్లు దాదాపు 50 వేల మంది ఉంటారు. సముద్రంలో వేటకు వెళ్తే తిరిగి ఒడ్డుకు చేరే వరకు ఎలాంటి సమాచారం ఉండదు. అనుకోకుండా ప్రమాదవశాత్తు నడి సంద్రంలో బోటు ప్రమాదానికి గురైనా, ఇతర విపత్కర పరిస్థితులు ఉత్పన్నమైనా ఇబ్బందులకు గురికావాల్సిందే. కొన్ని సమయాల్లో ఏకంగా ప్రాణాలపై వీరు ఆశలు వదులు కోవాల్సిందే. మెరైన్, కోస్ట్ గార్డ్ అధికారులు ప్రత్యేకంగా గాలింపు చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి.

సముద్రంలో దారి తప్పుతున్న పడవలు

ట్రాన్స్‌పాండర్ల వినియోగంపై ఆసక్తి చూపని జాలర్లు

నిర్లక్ష్యం ఎందుకు.. మత్స్యకారుల భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం శాటిలైట్ ఆధారంగా పనిచేసే ట్రాన్స్‌పాండర్ పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. జిల్లాలో 2800 యాంత్రీకరణ పడవలు ఉన్నాయి. వీటిల్లో రెండు విడతల్లో 1109 పడవలకు వాటిని ఏర్పాటు చేశారు. వాటిని కూడా చాలామంది ఉపయోగించడం లేదు. సముద్రంలోకి వెళ్లిన బోటు స్థాయిని బట్టి రోజుల తరబడి వేట సాగిస్తుంటారు. ఏదైనా సమస్య తలెత్తితే ఎవరో ఒకరు చూసి సాయం చేస్తే తప్ప ఎలాంటి తోడ్పాటు ఉండదు. దీనితో పాటు తుపాన్లు, ఇతర ప్రమాదాలు సంభవిస్తే బోట్లు మరమ్మతులకు గురవుతుంటాయి. ఆ సమయంలో ట్రాన్స్‌పాండర్ ఉంటే.. జాలర్లు ఎక్కడున్నారో తెలుసుని, వెంటనే కాపాడేందుకు అవకాశం ఉంటుంది.

అవగాహన కల్పిస్తున్నాం

ట్రాన్స్‌పాండర్‌లు పూర్తిగా ఉచితం. వీటిని విడతల వారీగా ప్రభుత్వం సరఫరా చేస్తోంది. వచ్చిన వెంటనే బిగిస్తున్నాం. వీటిపై మత్స్యకారులకు అవగాహన కల్పిస్తున్నాం. వీటిని అమర్చిన తర్వాత ఆన్ చేయడంలేదు. మరికొందరు ఇళ్ల వద్దే ఉంచి వెళుతున్నట్లు తెలుస్తోంది. ఏదైనా ప్రమాదం జరిగితే ఆ హెచ్చరికల సమాచారం కోస్టుగార్డ్ అధికారులకు అందడం కష్టం. ఈ పరికరాలు బిగించుకున్న ప్రతి ఒక్కరు వేటకు వెళ్లే సమయంలో ఆన్ చేయాలి.

- శ్రీనివాస నాయక్, జిల్లా మత్స్యశాఖాధికారి, బాపట్ల

రిజర్వుడు ఓటర్ల జాబితాపై 286 అభ్యంతరాలు

విచారణకు అధికారుల నియామకం

బాపట్ల, న్యూస్‌టుడే

జిల్లాలోని 336 గ్రామ పంచాయతీల్లో కేటగిరీల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారులు విడుదల చేశారు. రిజర్వుడు కేటగిరీలో ఉన్న తమను గుర్తించలేదని, ఓటర్ల జాబితాలో పేర్లు లేవంటూ 286 అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. జాబితాలో తప్పులు సరిదిద్దాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఎంపీడీవోలకు ఈ మేరకు అర్జీలు అందాయి. గ్రామసభలు నిర్వహించి ఓటర్ల నుంచి వచ్చిన అభ్యంతరాలపై విచారణకు ప్రత్యేక అధికారుల బృందాలను డీపీవో నియమించారు.

గ్రామీణ ఓటర్లు 7,87,131 మంది

జిల్లాలో గ్రామీణ ఓటర్లు 7,87,131 మంది ఉన్నట్లుగా ముసాయిదా జాబితా ద్వారా ఈ నెల 25న వెల్లడైంది. గ్రామాల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ ఓటర్ల వివరాలను అధికారులు ప్రకటించారు. పంచాయతీ, సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ముసాయిదా ఓటర్ల జాబితాలు ప్రచురించారు. కేటగిరీ ఓటర్ల ఆధారంగా పంచాయతీల సర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, ఛైర్మన్ రిజర్వేషన్ల వివరాలు ఖరారు కానున్నాయి.

పలువురి పేర్లు గల్లంతు

రిజర్వుడు స్థానాల్లో పోటీ చేయాలంటే ఆ కేటగిరీ ఓటరై ఉండాలి. ముసాయిదా ఓటర్ల జాబితాలో కొందరు ఎస్సీలు, ఎస్టీలు, బీసీ ఓటర్ల పేర్లు లేవు. ఇంటింటా సర్వే, ఓటర్ల మ్యాపింగ్ సమయంలో క్షేత్రస్థాయిలో కొన్ని తప్పులు దొర్లాయి. పలువురి పేర్లు మాయమయ్యాయి. దీంతో వారు ఎన్నికల్లో పోటీ చేసే అర్హతను కోల్పోయే పరిస్థితి తలెత్తింది. బాపట్ల మండలం జమ్ములపాలెంలో 156 మంది బీసీ ఓటర్లను అధికారులు గుర్తించలేదు. ఈ గ్రామం నుంచే అత్యధికంగా 56 అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. కంకటపాలెంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మూలపాలెం, మర్రిపూడిలో పలువురు ఎస్సీ ఓటర్ల పేర్లు లేవు. వీటిపై అభ్యంతరాలు వచ్చాయి.

● బాపట్ల మండలంలో అత్యధికంగా 85, కారంచేడులో 74, చినగంజాంలో 51, వేమూరులో 32, అమృతలూరులో 19, ఇంకొల్లులో 11, పర్చూరులో 07, పిట్టలవానిపాలెంలో 06, నిజాంపట్నంలో ఒకటి చొప్పున అభ్యంతరాలు వచ్చాయి.

● శనివారం నుంచి ప్రారంభమైన గ్రామసభలు సెప్టెంబరు 3 వరకు నిర్వహించనున్నారు. వీటిలో వచ్చే అభ్యంతరాలపై విచారణ చేపడుతున్నారు. సెప్టెంబరు 7న తుది జాబితాను ప్రచురిస్తారు. దీని ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి.

ఊరంతా.. స్వచ్ఛ జలమే

రూ.2.50 కోట్లతో శుద్ధి కేంద్రాల ఏర్పాటు

ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ప్రత్యేక చొరవ

జేపీ చెరువు వద్ద ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రం

కారంచేడు(మార్టూరు), న్యూస్‌టుడే: గ్రామీణులకు శుద్ధజలాలు అందించాలనే సంకల్పంతో చేపట్టిన పథకాలు ప్రారంభానికి ముస్తాబైంది. కారంచేడు వాసుల దశాబ్దాల కల, స్వచ్ఛ జలాలు అందని వైనాన్ని గుర్తించిన రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చూపిన ప్రత్యేక శ్రద్ధతో నీటి కష్టాలు తొలగనున్నాయి. ఓఎన్‌జీసీ, సీఎస్ఆర్ సంయుక్తంగా అందజేసిన నిధులతో చేపట్టిన భారీ నీటి పథకాలు (కమ్యూనిటీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) గ్రామీణులకు చేరువ కానున్నాయి. కారంచేడులోని జేపీ చెరువు వద్ద లక్షన్నర లీటర్ల సామర్థ్యం ఉన్న రెండు పథకాలు, ఎస్సీ కాలనీలోని చెరువు వద్ద 50 వేల లీటర్ల సామర్థ్యంతో మరో శుద్ధ జల పథకాన్ని వచ్చే నెల 4న ప్రారంభించనున్నారు.

కుళాయిల ద్వారా ఇంటింటికి

కారంచేడు గ్రామంలోని 16 వార్డుల్లో సుమారు 11,670 మంది నివసిస్తున్నారు. 2024, అక్టోబరులో రూ.75 లక్షల ఓఎన్‌జీసీ నిధులతో నిత్యం లక్ష లీటర్లను శుద్ధి చేసి గ్రామంలోని సగం మందికి సరఫరా అయ్యేలా ఒక పథకాన్ని వినియోగంలోకి తీసుకొచ్చారు. తాజాగా జేపీ చెరువు వద్ద ఓఎన్‌సీసీ, దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ఇచ్చిన భారీ నిధులతో నూతనంగా రెండు పథకాలను ఏర్పాటు చేశారు. అలాగే ఎస్సీ కాలనీలోనూ దాత సౌజన్యంతో మరో వాటర్ ప్లాంట్ నిర్మించారు. శుద్ధ జలాలను నేరుగా కుళాయి ద్వారా పంచాయతీ అధికారుల పర్యవేక్షణలో ఇంటింటికీ సరఫరా చేయనున్నారు.

4న పథకాలు ప్రారంభం

వచ్చే నెల 4న కారంచేడు ఎస్సీ కాలనీలోని చెరువు, జేపీ చెరువు వద్ద నూతనంగా నిర్మించిన సామాజిక నీటి శుద్ధి కేంద్రాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, ఎంపీలు తెన్నేటి కృష్ణప్రసాద్, దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కలెక్టర్ వినోద్‌కుమార్ ప్రారంభోత్సవం చేయనున్నారు.

రూ.కోటి ఇచ్చిన హితేశ్

కారంచేడు వాసులకు శుద్ధ జలాలు అందించాలనే లక్ష్యంతో ముందుకొచ్చిన తన తల్లి, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చొరవకు కుమారుడు హితేశ్ చెంచురామ్ 2024 అక్టోబరులో ఆక్వాటిక ప్రోజెన్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా రూ.కోటి నిధులను వితరణ చేశారు. ఈ నిదులతో జేపీ చెరువు వద్ద ప్రత్యేకంగా యూనిట్‌ని నెలకొల్పారు. శుద్ధి చేసిన జలాలను నేరుగా ఓవర్ హెడ్ ట్యాంకులకు ఎక్కించి, కుళాయిలతో ఇంటింటికీ సరఫరా చేయనున్నారు. తాగునీరే కాకుండా వాడుకకు వినియోగించేలా చర్యలు తీసుకున్నారు.

టోల్ పాస్‌లు.. ఇక సులువు

చీరాల అర్బన్, చినగంజాం, న్యూస్‌టుడే: జాతీయ రహదారులపై ఉన్న టోల్ ప్లాజాలకు 20 కిలోమీటర్ల పరిధిలో ఉన్న గ్రామాల్లోని వాహన చోదకులు నిర్ణీత మొత్తం చెల్లించి లోకల్ పాసులు తీసుకోవడాన్ని జాతీయ రహదారుల ఆధీకృత సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) మరింత సులభతరం చేసింది. టోల్ ప్లాజాకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే అంతర్జాలంలో అవసరమైన ధ్రువపత్రాలు సమర్పిస్తే ఎన్‌హెచ్ఏఐ అధికారులు పరిశీలించి డిజిటల్ పాసులు జారీ చేయనున్నారు. ఇప్పటికే ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వెంకటపాలెం టోల్ ప్లాజాలో పాసుల జారీ ప్రక్రియ మొదలైంది. విడతల వారీగా అన్ని టోల్ ప్లాజాలకు దీన్ని వర్తింపజేయనున్నారు.

● ఒకసారి లోకల్ పాస్ తీసుకుంటే నెలంతా ఆ టోల్ ప్లాజా నుంచి అపరిమిత సంఖ్యలో ప్రయాణాలు చేయొచ్చు. ప్రస్తుతం వాహన చోదకులు టోల్ ప్లాజాకు వెళ్లి వివరాలు అందజేస్తేనే నెల వారీ పాసులు జారీ చేస్తున్నారు. ● ఎన్‌హెచ్ఏఐ ప్రవేశపెట్టిన డిజిటల్(ఈ-పాసులు) కార్డును 'రాజ్‌మార్గ్‌యాత్ర యాప్' ద్వారా పొందే అవకాశం కల్పిస్తున్నారు. త్వరలో అన్ని టోల్ ప్లాజాల్లో డిజిటల్ ఈ-పాసుల జారీ ప్రక్రియను అందుబాటులోకి తీసుకొచ్చేలా ఆ సంస్థ ఏర్పాట్లు చేస్తోంది. ● సొంత వైట్ ప్లేట్ ఉన్న వాహనాలకే లోకల్ పాస్ వర్తిస్తుంది. ఈ పాస్ కోసం నెలకు సుమారు రూ.350 నుంచి రూ.360 చెల్లించాల్సి ఉంటుంది. ● పల్నాడు జిల్లాలో పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు, రెంటచింతల మండలం పాల్వాయి గేటు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమీపంలోని ఎత్తిపోతల వద్ద టోల్ ప్లాజాలు ప్రస్తుతం ఉన్నాయి. పేరేచర్ల- కొండమోడు 167 ఏజీ జాతీయ రహదారిపై ధూళిపాళ్ల వద్ద కొత్తగా టోల్ ప్లాజాను నిర్మిస్తున్నారు.

ఇంటి నుంచే పొందొచ్చు

వాహనదారులు రాజ్‌మార్గ్ యాత్ర యాప్‌ను తమ చరవాణుల్లో డౌన్‌లోడ్ చేసుకుని అందులో వారి వివరాలన్నీ నమోదు చేయాలి. ఆధార్ కార్డు, నివాస పత్రం, వాహనం నంబరు, ఫాస్టాగ్ వివరాలు నమోదు చేస్తే జీఐఎస్ ఆధారిత తనిఖీ ద్వారా దరఖాస్తుదారులు 20 కి.మీ. పరిధిలో ఉన్నారా? లేరా? ధ్రువీకరిస్తారు. సరైన వివరాలు ఉంటే వెంటనే ఫాస్టాగ్‌కు లింక్ అవుతుంది. అనంతరం ఎన్‌హెచ్ఏఐ అధికారులు తనిఖీ చేసి ఆమోదం తెలపగానే కార్డును డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది.

అర్హులందరి పేర్లు జాబితాలో ఉండాల్సిందే

బీఎల్వోలకు సూచనలిస్తున్న జిల్లా ఎలక్టోరల్ పరిశీలకులు కన్నబాబు

బాపట్ల, న్యూస్‌టుడే: సర్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టి అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా బీఎల్వోలు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎలక్టోరల్ పరిశీలకులు కె.కన్నబాబు అన్నారు. పురపాలక ఉన్నత పాఠశాలలోని 86, 89 పోలింగ్ కేంద్రాలను ఆయన శనివారం సందర్శించారు. సర్‌లో మ్యాపింగ్ జరగక, ఈఎఫ్‌లలో తప్పులు వచ్చిన కారణంగా నోటీసులు అందుకున్న ఓటర్ల విచారణ ప్రక్రియను పరిశీలించారు. కన్నబాబు మాట్లాడుతూ విచారణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్వోలను ఆదేశించారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. ప్రతి దరఖాస్తు, అభ్యంతరాన్ని సంబంధిత పత్రాలను పరిశీలించిన అనంతరం ఈసీ నిబంధనల మేరకు పరిష్కరించాలని తెలిపారు. విచారణకు హాజరుకావటానికి ఓటర్లకు అవసరమైన సమాచారాన్ని ముందుగానే తెలియజేయాలని సూచించారు. విచారణకు వచ్చిన ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల వివరాలు, సంబంధిత దస్త్రాలను పరిశీలించారు. ఆర్డీవోలు హరికుమార్, నరసింహారావు, డీఎస్‌వో జగన్మోహన్, తహసీల్దార్లు సలీమా, గోపికృష్ణ, ఇన్‌ఛార్జి కమిషనర్ కృష్ణారెడ్డి, సీఎస్ డీటీ ఫణికుమార్ పాల్గొన్నారు.

సమాజమే ప్రయోగశాల.. సామాన్యుడి కష్టాలే సిలబస్

ఈనాడు, అమరావతి

రోబోటిక్స్ రంగం కొత్త పుంతలు తొక్కుతోంది. సిలబస్ పూర్తి చేసి.. ప్రాజెక్టులు సబ్మిట్ చేసి మార్కులు తెచ్చుకునే పాత విధానానికి విద్యార్థులు, అధ్యాపకులు స్వస్తి పలికారు. సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు చూపే దిశగా అడుగులేస్తున్నారు. గుంటూరు, అమరావతి పరిధిలోని ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో నూతన ఆవిష్కరణల ద్వారా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేందుకు శ్రమిస్తున్నారు.

రైతులు, కార్మికులే కేంద్రంగా..

❖ వ్యవసాయంలో కూలీల కొరతను అధిగమించేందుకు విత్తనాలు నాటే, కలుపు తీసే, పురుగు మందులు చల్లే 'స్మార్ట్ అగ్రి రోబో'లను డిజైన్ చేస్తున్నారు. పంట దిగుబడి అంచనాకు ఏఐ అనుసంధానించిన డ్రోన్లు వాడుతున్నారు.

❖ భవన నిర్మాణ, కర్మాగారాల్లో కూలీల శారీరక శ్రమను తగ్గించేందుకు బరువులు మోసే ఎక్సో స్కెలిటన్ సూట్లను, ప్రమాదకర వాతావరణంలో మనుషులకు బదులుగా పని చేసే రోబోటిక్ చేతులను అభివృద్ధి చేస్తున్నారు.

సామాజిక సమస్యల పరిష్కారంలో.. ❖ పారిశుద్ధ్య కార్మికుల ప్రాణాలను బలిగొంటున్న మ్యాన్‌హోల్స్ క్లీనింగ్ వ్యవస్థను మార్చేలా మురుగును శుభ్రం చేసే రోబోలకు రూపకల్పన చేస్తున్నారు.

❖ వైద్యరంగంలో నర్సులకు సహాయకారిగా.. విపత్తుల్లో భవనాల శిథిలాల కింద చిక్కుకున్నవారిని గుర్తించేందుకు, మహిళల భద్రత కోసం అత్యవసర సమయాల్లో స్పందించే సెన్సార్ ఆధారిత రోబోటిక్ వ్యవస్థలపై ప్రయోగాలు ముమ్మరమయ్యాయి.

రోబోటిక్స్‌తో సరికొత్త ప్రయోగాలు

విద్యార్థులు సిద్ధం చేసిన వివిధ రకాల రోబోలు

పేటెంట్ సాధనే లక్ష్యంగా...

జాతీయ, అంతర్జాతీయస్థాయిలో మేధో సంపత్తి హక్కులపై క్యాంపస్ విద్యార్థులు దృష్టి సారించారు. మోడల్స్‌ను పరిశీలించి వదిలేయకుండా పేటెంట్ సాధించి మార్కెట్లోకి తీసుకు రావాలని భావిస్తున్నారు. ఇంకొంతమంది స్టార్టప్‌లకు ఊపిరి పోస్తున్నారు.

ల్యాబ్‌లు, ఇంక్యుబేషన్ సెంటర్ల అండ

నూతన ఆవిష్కరణలకు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు ఆధునిక సెన్సార్లు, ఏఐ, ఐవోటీ, 3డీ ప్రింటింగ్ టెక్నాలజీలతో రోబోటిక్స్ ప్రయోగశాలలను అందుబాటులోకి తెస్తున్నాయి. వర్సిటీల్లోని ఇంక్యుబేషన్ సెంటర్ల ద్వారా ఆర్థిక నిధులు, సాంకేతిక సహకారాన్ని అందిస్తున్నాయి.

మచ్చుకు కొన్ని ఆవిష్కరణలు

❖ **వీఐటీ-ఏపీ ఇంటెలిజెంట్ సూపర్ యుటిలిటీ (విసు):** ఇది 3డీ ప్రింటింగ్ సాంకేతికతతో తయారు చేసిన రోబో. వాయిస్, ఫేస్ రికగ్నిషన్ ఫీచర్లు ఉన్నాయి. 25కు పైగా మోటార్ల సాయంతో మనిషి కదలికలను అచ్చం అలాగే అనుకరిస్తుంది.

❖ **సెంటినెల్ ఎక్స్:** నాలుగు కాళ్లతో నడిచే రోబో. మానవ ప్రమేయం లేకుండా సరిహద్దుల్లో నిఘాకు రూపొందించారు. ఏఐ, ఫేషియల్ రికగ్నిషన్, శత్రువుల ఆయుధాలను పసిగట్టే అత్యాధునిక సెన్సార్లు ఉన్నాయి.

❖ **లోకీ:** భౌతిక ఆస్తులను సురక్షితంగా ఉంచడానికి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, క్లౌడ్ ఆర్కిటెక్చర్‌తో రూపొందించిన ఆధునిక స్మార్ట్ లాక్ వ్యవస్థ.

❖ **ఏఐ రోబోట్ హెడ్:** చుట్టుపక్కల పరిస్థితులను పర్యవేక్షించేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ కెమెరా సెన్సార్‌లతో ఉంది.

❖ **వ్యవసాయ డ్రోన్:** పంటల ఆరోగ్యాన్ని పర్యవేక్షించి.. రైతులను అప్రమత్తం చేసే అధునాతన వ్యవసాయ డ్రోన్ టెక్నాలజీ ఇది.

❖ **రోబోటిక్ ఇరిగేషన్ సిస్టమ్:** పంటలకు అవసరమైన నీటి సరఫరాను ఆటోమేటిక్‌గా అంచనా వేసి పంపిణీ చేసే ఐవోటీ ఆధారిత ఆవిష్కరణ.

నేడు నీట్ పీజీ పరీక్ష

ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

ఏర్పాట్లపై పరిశీలకులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, వేటపాలెం, న్యూస్‌టుడే: నీట్ పీజీ ప్రవేశ పరీక్షను పటిష్ఠంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. నీట్ పరీక్ష నిర్వహణపై శనివారం కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో వేటపాలెంలోని సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలోని రెండు కేంద్రాల్లో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్న పరీక్షకు 496 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. పూర్తి స్థాయిలో కంప్యూటర్ ఆధారిత పరీక్ష జరుగుతుందన్నారు. కేంద్రాల్లో విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలన్నారు. పటిష్ఠ బందోబస్తు నిర్వహించాలని చెప్పారు. చీరాల ఆర్డీవో నరసింహారావు, విద్యుత్తు ఎస్ఈ ఆంజనేయులు, ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో సోమ్లానాయక్, ఏవో మల్లికార్జునరావు పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలోని నీట్ పీజీ ప్రవేశ పరీక్షా కేంద్రాలను కలెక్టరు వినోద్‌కుమార్ శనివారం సాయంత్రం పరిశీలించారు. అక్కడి ఏర్పాట్లపై ఆరా తీశారు.

అభిలాష్.. ఆటల్లో జోష్

అంతర్జాతీయ స్కేటింగ్ బాల్‌లో సత్తా

మార్టూరు, యద్దనపూడి, న్యూస్‌టుడే: ఇండో- నేపాల్ ఏరో స్కేటింగ్ బాల్ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభతో యద్దనపూడికి చెందిన బాలుడు అంతర్జాతీయ స్థాయిలో మెరిశాడు. వెటర్నరీ సహాయకుడు రవికుమార్ కుమారుడు పల్లెపోగు అభిలాష్ ఓ ప్రైవేటు పాఠశాలలో 9వ తరగతి అభ్యసిస్తున్నాడు. చిన్నప్పట్నుంచి స్కేటింగ్‌పై ఆసక్తి పెంచుకున్నాడు. తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులు, కోచ్ సహకారంతో ఆటలో మెలకువలు నేర్చుకుంటున్నాడు. నిత్యం కఠోర సాధన చేస్తున్నాడు. ఎక్కడ పోటీలు జరిగినా పాల్గొంటూ సత్తా చూపుతున్నాడు. తాజాగా నేపాల్‌లో జరిగిన టోర్నమెంట్‌లో పాల్గొని బంగారు, రెండు రజతం, రెండు కాంస్య పతకాలను సాధించాడు. పోటీలు ముగించుకుని యద్దనపూడి చేరుకున్న అతడిని గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. గతంలోనూ అభిలాష్ పుణె, విజయవాడ, ముంబయి, గుంటూరు తదితర ప్రాంతాల్లో నిర్వహించిన పోటీల్లోనూ విజేతగా నిలిచాడు.

మరింత మెరుగ్గా పారిశుద్ధ్యం

పంచాయతీలకు ఈ-ఆటోలు కేటాయింపు

డీపీవో కార్యాలయానికి వచ్చిన ఈ-ఆటోలు

బాపట్ల, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరిచేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా ఎంపిక చేసిన గ్రామాలకు ఈ-ఆటోలు కేటాయిస్తోంది. వీటి ద్వారా ఇంటింటా వ్యర్థాలు సమర్థంగా సేకరించి, డంపింగ్ కేంద్రాలకు తరలించి ఎరువులుగా మార్చి సంపద సృష్టికి చర్యలు తీసుకోనుంది. ● జిల్లాలో 358 పంచాయతీలు ఉండగా ప్రస్తుతం మేజర్ పంచాయతీల్లో ట్రాక్టర్ల ద్వారా చెత్త, వ్యర్థాలు సేకరిస్తున్నారు. ట్రాక్టర్లు ఇరుకు వీధుల్లోకి వెళ్లలేని పరిస్థితి. ఇళ్ల నుంచి తడి, పొడి వ్యర్థాల సేకరణకు రిక్షాలు ఉపయోగిస్తున్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ అనుకున్నంత స్థాయిలో సాగటం లేదు. పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక రోడ్లు, కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దోమల సమస్య తీవ్రమై ప్రజారోగ్యంపై ప్రభావం పడుతోంది. కొందరు వ్యర్థాలను కాల్చడంతో వాయు కాలుష్యం పెరుగుతోంది. ● తీర గ్రామాలైన సూర్యలంక, పాండురంగాపురం, కొత్త వాడరేవు, కృపానగర్, అడవిపల్లెపాలెం, వాడరేవు, రామాపురం, పొట్టిసుబ్బయ్యపాలెం బీచ్‌లు బాగా ప్రాచుర్యం పొందాయి. వేల సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారు. చెత్త, వ్యర్థాలు అధిక పరిమాణంలో ఉత్పత్తి అవుతోంది. బీచ్‌లలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించినా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. దీనిపై పర్యవేక్షణ పెంచాల్సి ఉంది. వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోకుండా సమీపంలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలకు తరలించటానికి అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండటం లేదు.

● జిల్లాకు రెండు, మూడు విడతల్లో కలిపి మొత్తం 50 ఈ-ఆటోలు రానున్నాయి. బీచ్‌లు ఉన్న తీర గ్రామాలతో పాటు మేజర్ పంచాయతీలు, పారిశుద్ధ్య సమస్య ఉన్న పల్లెలకు వీటిని కేటాయించనున్నారు. ఆటోలు గ్రామాల్లోని ప్రతి మూలకు వెళ్లి చెత్త సేకరించి, నిర్వహణ కేంద్రాలకు తరలిస్తాయి. డీపీవో ప్రభాకరరావు మాట్లాడుతూ బీచ్‌లు, పల్లెలను స్వచ్ఛంగా తీర్చిదిద్దటానికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఈ-ఆటోలు తీసుకొచ్చి గ్రామాలకు కేటాయిస్తున్నట్లు చెప్పారు.

● పర్యాటకాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తూ తీరాన్ని వ్యర్థాల రహితంగా స్వచ్ఛంగా ఉంచటానికి కలెక్టర్ వినోద్‌కుమార్ చర్యలు తీసుకుంటున్నారు. పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచటానికి జిల్లాకు ఈ-ఆటోలు కేటాయించాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌ను ఆయన కోరారు. తొలి విడతగా నాలుగు ఆటోలు వచ్చాయి. తీరంలోని బీచ్‌లు, గ్రామాల్లో ఇళ్ల నుంచి తడి, పొడి వ్యర్థాలు సేకరించటానికి ఆటోల్లో ప్రత్యేకంగా పెద్ద డస్ట్ బిన్లు, డ్రమ్ములు ఏర్పాటు చేశారు.

● బాపట్ల మండలం సూర్యలంక, ముత్తాయపాలెం, రేపల్లె మండలం కామరాజుగడ్డ, చీరాల మండలం వాడరేవు గ్రామాలకు ఈ-ఆటోలు కేటాయించారు. వీటి ద్వారా ఎప్పటికప్పుడు వ్యర్థాలు తొలగించి డంపింగ్ కేంద్రాలకు తరలిస్తారు.

భారత ప్రభుత్వ ప్రోత్సాహంతో జాతీయ అభివృద్ధి సంస్థ
గోల్డ్ అప్రైజర్ శిక్షణా కార్యక్రమం
తేది: 05-09-2026 నుంచి 12-09-2026 వరకు
సమయం: ఉ॥ 10 గం॥ నుండి మ॥ 2 గం॥ల వరకు
వేదిక: కర్నూలు రోడ్డు, విరాట్ నగర్, గౌతమ్ మోడల్ స్కూల్ ఎదురుగా, శ్రీ బ్రహ్మంగారి గుడి, ఒంగోలు
కనీస అర్హత: వయోపరిమితి లేదు, స్త్రీలు, పురుషులు అర్హులు. బ్యాంక్‌లలో, నగల షాపులలో ఉపాధి అవకాశాలు, తాకట్టు దుకాణాలు పెట్టవచ్చును. కోర్సులో పాల్గొన్న వారికి కేంద్ర ప్రభుత్వం ఆమోదిత సర్టిఫికెట్ ఇవ్వబడును.
వివరాలకు: సం॥ 81792 47780

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి

మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు. ఆకాంక్షించండి వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు...
పూర్తి వివరాలకు: 8008510541

(c) eenadu

పురపాలక సంఘానికి 75 ఏళ్లు

త్వరలో ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తాం: ఎమ్మెల్యే వేగేశన

ప్లాటినం జూబ్లీ ఉత్సవాల లోగో ఆవిష్కరిస్తున్న నరేంద్రవర్మ, సాయిబాబు

బాపట్ల, న్యూస్‌టుడే: బాపట్ల పురపాలక సంఘం ఏర్పడి 75 ఏళ్లు పూర్తయ్యాయి. గ్రామ పంచాయతీ స్థాయి నుంచి 1951 ఏప్రిల్ 2న పురపాలక సంఘంగా ఆవిర్భవించింది. ఏప్రిల్ ఒకటినే ఉత్తర్వులు వచ్చినా ఆదివారం కావటంతో సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. ప్రథమ పురపాలక ఛైర్మన్‌గా ప్రముఖ న్యాయవాది, స్వాతంత్ర్య సమరయోధులు వెలగపూడి సుబ్బారావు వ్యవహరించారు. బాపట్ల పంచాయతీ చివరి సర్పంచిగా చదలవాడ సుబ్బారావు పనిచేశారు. ఇప్పటి వరకు 11 మంది పురపాలక ఛైర్మన్లుగా పనిచేశారు. ప్రస్తుతం బాపట్ల మొదటి శ్రేణి స్థాయి గ్రేడ్-1 పురపాలక సంఘంగా ఉంది. చారిత్రక ప్రథమాంధ్ర మహాసభలు 1913 మే 26, 27న బాపట్ల టౌన్‌హాలులో జరిగాయి. దక్షిణ భారతదేశంలో రెండో వ్యవసాయ కళాశాల 1945 జులై 11న ఏర్పాటైంది. రాష్ట్రంలో తొలి ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల, వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలు ఇక్కడే ఏర్పాటయ్యాయి. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల బాగా ప్రాచుర్యం పొందింది. వరి పరిశోధనా కేంద్రం(ప్రస్తుత వ్యవసాయ పరిశోధనా స్థానం), ఏజీ కళాశాల సంయుక్త భాగస్వామ్యంతో ప్రసిద్ధ బీపీటీ-5204 వరి వంగడాన్ని శాస్త్రవేత్తలు ఆవిష్కరించారు. జీడిమామిడి, ఉప్పునీటి, పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ పరిశోధనా కేంద్రాలతో బాపట్ల ప్రముఖ విద్య, వ్యవసాయ పరిశోధనా కేంద్రంగా ఎదిగింది. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రంగా ఉంది. 2022 ఏప్రిల్ 4న బాపట్ల కేంద్రంగా కొత్త జిల్లా ఆవిర్భవించింది. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ప్రచురించిన పురపాలక సంఘం ప్లాటినం జూబ్లీ ఉత్సవాల లోగోను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ శనివారం ఆవిష్కరించారు. వేగేశన మాట్లాడుతూ త్వరలో పురపాలక సంఘం ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. పట్టణాన్ని స్వచ్ఛ, హరిత బాపట్లగా తీర్చిదిద్దుతామని వివరించారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పీసీ సాయిబాబు మాట్లాడుతూ పురపాలక ప్రథమ ఛైర్మన్ వెలగపూడి సుబ్బారావు విగ్రహాన్ని ఫోరం ఆధ్వర్యంలో చంద్రకళా పార్కులో ఏర్పాటు చేశామని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ సందర్భంగా సుబ్బారావు నెలకొల్పిన విజయ స్థూపాన్ని పునరుద్ధరించామని వివరించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చివుకుల దుర్గాప్రసాద్, తెదేపా పట్టణ పూర్వ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, ఫోరం ప్రతినిధి జీవీ పాల్గొన్నారు.

తెగి పడిన కరెంటు తీగ

గుర్తించక మృత్యువాతకు గురైన వ్యక్తి

ఇసుకదర్శి (మార్టూరు), న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు తెగిపడిన కరెంటు తీగ ఓ నిండు ప్రాణాన్ని కాటేసింది. మండలంలోని ఇసుకదర్శిలో శనివారం వెలుగు చూసిన ప్రమాదంపై స్థానికులు, పోలీసులు, విద్యుత్తు అధికారులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన ఉయ్యూరి రమేశ్ (35) వాగు వైపు చెక్‌డ్యాం మార్గంలో కరెంటు తీగపై పడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఘటన చూసిన స్థానికుడు దీనిపై గ్రామస్థులకు సమాచారం అందించాడు. అక్కడి చేరుకున్న ప్రజలు అర్ధరాత్రి వేళ లారీల తాకిడికి పైన ఉన్న కరెంటు తీగ కింద పడిపోగా ఎవరూ గుర్తించలేదన్నారు. ఉదయం అటు వైపు వెళ్లిన రమేశ్ తీగపడిపై పడి మృత్యువాత పడినట్లు భావిస్తున్నారు. ఆ శాఖ అధికారులు, పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ప్రమాదంపై వివరాలు సేకరించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మార్టూరు పోలీసులు వెల్లడించారు.

అన్నం వండలేదని భార్యపై కోపంతో ఆత్మహత్య

పర్చూరు(మార్టూరు), యద్దనపూడి: భార్య అన్నం వండలేదని మనస్తాపానికి గురైన భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన యద్దనపూడి మండలంలో జరిగింది. మండల పరిధి జాగర్లమూడికి చెందిన తమ్మలూరి వందనం (77) స్థానిక మహంకాళమ్మ ఆలయంలో రాత్రుళ్లు కాపలాదారుగా పనిచేస్తున్నాడు. ఈ నెల 28న ఉదయం గుడి నుంచి విధులు ముగించుకుని ఇంటికి చేరుకున్నాడు. అప్పటికి అన్నం వండకపోవడంపై భార్యతో గొడవపడి బయటికి వెళ్లాడు. పర్చూరు ఏఎంసీ ఆవరణ వెనుక ఉన్న పొలంలో ఎలుకల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు వందనంగా గుర్తించి శనివారం పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని పంచనామా కోసం పర్చూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై పులి గోపి తెలిపారు.

మద్యం మత్తులో చోరీ యత్నం.. కాలిన శరీరం

పర్చూరు(మార్టూరు), న్యూస్‌టుడే: మద్యం మత్తులో కరెంటు తీగను చోరీ చేసేందుకు వచ్చిన ఓ వ్యక్తి ప్రమాదానికి గురై శరీరం కాలిన ఘటన చర్చనీయాంశమైంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం అర్ధరాత్రి మండలంలోని తిమ్మరాజుపాలెం సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు ముగ్గురు మద్యం తాగి కరెంటు తీగ చోరీ చేసేందుకు వచ్చారు. గ్రామ సమీపంలో స్తంభంపై తీగను కత్తిరించేందుకు యత్నిస్తున్న సమయంలో పైన ఉన్న వ్యక్తి కరెంటు షాక్‌కి గురై శరీరం కాలింది. ఘటనతో ఉలిక్కిపడ్డ మిగిలిన ఇద్దరు క్షతగాత్రుడిని అక్కడే పొలాల్లో వదిలేసి పారిపోయారు. అనంతరం తేరుకున్న వ్యక్తి చికిత్స కోసం ఆస్పత్రిలో చేరినట్లు సమాచారం. దీనిపై ఎస్సై పులి గోపి మాట్లాడుతూ.. విచారించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై గ్రామంలో కొందరు మాట్లాడుతూ.. వారిలో వారే మద్యం మత్తులో నిప్పు పెట్టుకున్నారు. ఆ ముగ్గురు వ్యక్తులు చిలకలూరిపేట మండలం కావూరు గ్రామానికి చెందిన వారని చెప్పారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 120, రిటైల్ ధర - 147, చికెన్ విత్‌స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 257.

కృష్ణా జిల్లాలో వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 257.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

EENADU Classifieds

AUTO

VEHICLES WANTED

తెనాలి పట్టణమునందు ప్రముఖ సెల్‌టవర్స్ కంపెనీకి Swift Dzire Sedan వాహనము Yearly కాంట్రాక్ట్ కింద కావలయును. ✆ 81217 81779, 98661 21779

JCB లీజుకు కావలెను
వినుకొండ To త్రిపురాంతకం వెళ్ళే రోడ్డులో వర్క్ చేయుటకు JCB 3DX, HITACHI మెషిన్స్ నెలవారీ అద్దెకు కావలెను. ఓనర్స్ మాత్రమే సంప్ర. (నో బ్రోకర్స్)
✆ 92475 21556

BUSINESS SERVICES

BUSINESS OFFER

లోకేష్ ఇండస్ట్రీస్ విజయవాడ

RWS జల్ జీవన్ మిషన్ కాంట్రాక్ట్ వర్క్సుకు, ట్యాంక్ కనెక్షన్స్‌లకు CI & DI Pipe Fittings & Valves Ready Stock. సరసమైన ధరలలో ఇవ్వగలము. ✆ 9866444557 9493579226

పార్ట్‌టైమ్ బిజినెస్. స్వల్ప పెట్టుబడితో రోజుకు 3 గంటలు పనిచేసి 3000/- వరకు ఆదాయం పొందండి. ఫ్రీ ట్రైనింగ్. Ph.: 8886086693.

ఫ్రీ లాంచింగ్ ప్రొడక్ట్ బేసిడ్ ఇన్వెస్ట్‌మెంట్, బైనరీ బిజినెస్ కాన్సెప్ట్ స్త్రీ/పు. నిరుద్యోగులు, MLM, మార్కెటింగ్ లీడర్స్ లక్షల్లో వీక్లీటీమ్ సంపాదన. ✆ 7013203996.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

లేక్‌ల్యాండ్ కంపెనీ - అన్నిలోన్లు ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ. ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్. 8961920779

CHITS

ఆదిరామ్ చిట్‌ఫండ్స్ ప్రై॥లి॥ గుంటూరు బ్రాంచి ఆఫీసును ది: 01-09-2026 తేదీ నుండి డోర్.నెం: 6-21-63/బి, 2వ అంతస్తు, 15/2 అరండల్‌పేట, గుంటూరు-2, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. అడ్రస్‌కు మార్చడమైనది. ఇట్లు: Foremen, Ph: 79979 92202 & 79979 92210.

HEALTH & CARE

HOMEOPATHY

ఆక్యుపంక్చర్ / ప్రెషర్, కప్పింగ్ థెరపి ఫిజియో ద్వారా మెడ, నడుం, మోకాళ్ళ నొప్పులకు చికిత్స, డిప్లమో కోర్సులకు శిక్షణ కలదు. అమృత హోమియోక్లీనిక్, డా॥పుల్లె మధు, Gnt 9912892096.

WEIGHT LOSE CENTERS

ఫ్రీ చెకప్ & ఫ్రీ కన్సల్టేషన్ సమతుల్యమైన ఆహారం ద్వారా అధిక బరువుని తగ్గించుకొని, అనారోగ్య సమస్యలను అదుపులో ఉంచుకోవాలనుకుంటున్నారా? గుంటూరు ✆ 9848444934.

HOME NEEDS

PEST CONTROL

చెదపురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటీ ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆ 90305 09880, 77021 27789.

తరుణ్ పెస్ట్ ★ 25సం॥ల అనుభవం, 5సం॥ల గ్యారంటీ ★ వాసనలేని, మరకలుపడని బేయర్ కెమికల్స్ ★ చెదలు, బొద్దింకల నివారణ 9494002285, 9951607504.

INDUSTRY

MACHINERY FOR SALE

SALE
● Fully Operating Electric Cable & Wire Manufacturing Plant
● Complete set of Machinery & Equipment
● Excellent Working Condition
● Ready for Immediate Production
Palakol, Contact
94901 10560
94406 14638

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ అగస్త్యే మహర్షి శివ నాడి జ్యోతిష్యాలయం. మీ బొటనవేలు ముద్రతో మీ భవిష్యత్తు ప్రస్తుతం నుండి జీవితం చివరి వరకు చెప్పబడును. డొంక రోడ్ 5వ లైన్ గుంటూరు. 8801207662.

REAL ESTATE

GENERAL

బాపట్ల SBI నుండి అంబేద్కర్ మార్గ్ వెళ్ళే దారిలో 4 3/4 సె॥ల్లో ఉత్తరం ఫేసింగ్ గల పాత ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్ర. 9885095025.

లాం, గోరంట్ల, కల్పతరువు, అంజలి, జనచైతన్య, GPR, అల్కాపురి, చలపతి, రాజీవ్‌టౌన్ షిప్, వెంచర్‌లలో ప్లాట్స్ అమ్మ/కోన. 9030848169, 9346461615.

FLAT FOR SALE

TADEPALLI

విజయవాడ తాడేపల్లి/మంగళగిరిలో 2/3/4 BHK Flats for Sale. with రీజనబుల్ ప్రైస్. నో మీడియేటర్స్. ప్లీజ్ కాల్. ✆ 98480 82879.

AMARAVATHI ROAD

East / West - 2 BHK - 1210 sft @ nakshath Enclave @ Himani Nagar; Amaravathi Road, Guntur - No Brokers ✆ 8885369999.

BRODIPET

గుంటూరు, 6/18 బ్రాడీపేట, న్యూలీ కన్‌స్ట్రక్షన్ భవ్య ఓరియన్ అపార్ట్‌మెంట్ నార్త్‌ఫేస్ 100% వాస్తు ప్రతి ఫ్లోర్ 2000Sft పుల్లీ ఫర్నిచర్డ్ 1st ఫ్లోర్ అమ్మబడును. Ph: 93962 72999, 92487 13999.

PATTABHIPURAM

గుంటూరు శ్యామలానగర్ 12th రోడ్ క్రిసాల్స్ కౌంట్రీ అపార్ట్‌మెంట్‌లో 100% వాస్తు,W/F.పుల్లీ ఫర్నిషడ్ 1116sftతో 2BHK అమ్మకం. Sft 3500/- 9396272999, 9248713999.

గుంటూరు, శ్యామలానగర్ 10వ లైనులో లక్ష్మీదీపికా నిలయంలో 2BHK-1150 Sft తూర్పు ఫేసింగ్ ఫ్లాట్ విత్ కార్ పార్కింగ్ అమ్మకం. ✆ 9885139968.

TADEPALLI

తాడేపల్లి అమరావతి ఐకాన్ నందు గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్స్ 3BHK 1586 & 1550 SFT E/F & W/F అమ్మకమునకు కలవు. ✆ 73375 37666.

GENERAL

గుంటూరు, పట్టాభిపురం NCC Park Square Project గేటెడ్ కమ్యూనిటీ అపార్టుమెంట్‌లో 4607 చ.అ.ల 5BHK ప్రీమియం పుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్ అమ్మబడును. 8121142332.

పొన్నూరులోని H.T. కాన్వెంట్ ఎదురు నూతనంగా నిర్మించిన 25సం॥ అనుభవం గల గరుడాద్రి టవర్స్ నందు 2BHK ఫ్లాట్స్ (రెడీ టు ఆక్యుపెన్సి) అమ్మబడును. సెల్: 98490 49842, 98662 41954.

గుంటూరు, కళ్యాణీరోడ్డు చివర, డాన్ బాస్కో వెనుక కట్‌రోడ్డులో కార్తీక్ రెసిడెన్సీలో 3BHK - 1755Sft, వె/షే, 2కార్ పార్కింగ్ ఫ్లాట్ అమ్మకం. 9885139968.

HOUSE FOR SALE

KORITEPADU

గుంటూరు, కొరిటెపాడులో 190 చ॥గ॥ పడమర ఫేస్ 3 పోర్షన్స్ 30 వేలు అద్దెవచ్చు ఇల్లు అమ్మకము. బిల్డింగ్స్ మధ్య కలదు. 94405 42667, 99899 21113.

GENERAL

Independnt House For Sale. ఎర్రబాలెం శ్రీనగర్ కాలనీలో 130 గజాల WF House GF Marble Flooring, 1st Floor , 2 Rooms , సీడ్‌యాక్సిస్ రోడ్‌కి అతి చేరువలో 85L. 9652767555.

LAND FOR SALE

GENERAL

Tamilnadu Arunachala (Tiruvannamalai) 5.87 Acres Sale. Suitable for Ashrams, Institution, Farm Houses. ✆ 9840651404.

West Bypass దగ్గర పొలం అమ్మకం: గన్నవరం దగ్గర West Bypass ఆనుకుని 4 ఎకరముల పొలం అమ్మకం. ✆ 88865 95959

బాపట్ల కంకటపాలెం మెయిన్ రోడ్డులో 87 సెంట్లు మరియు 35 సెంట్ల భూమి అమ్మకానికి ఉంది. ✆ 9553322091

బుడంపాడు బైపాస్ (గుంటూరు) నేషనల్ హైవేకి నాని పెట్రోల్ బంకు వెనుక VVIT వారి వివా కాన్వెంటు దగ్గరలో మంచి వెంచర్‌కు ఆనుకొని 1/2 ఎకరం అమ్మబడును. Only Whatsapp. 93190 38519

PLOT FOR SALE

AMARAVATHI ROAD

చలపతి కాలేజీ ఎదురు రాజీవ్ టౌన్‌షిప్‌లో 200 చదరపు గజాల ప్లాటు ఉత్తరం రోడ్డు & బ్రాడీపేటలో 2BHKఫ్లాట్ అమ్మకానికి కలవు. ✆ 9700852626.

MANGALAGIRI

Guntur- Vijayawada Road Near mangalagiri, Beside Kaza Toll Plaza, 750 Sq.Yds N/F Plot for Sale. No Brokers. ✆ 9885467479.

INNER RING ROAD

గుంటూరు, IRR, టైటానిక్ బాష్యం స్కూల్, ఓల్డ్ ఏజ్ హోందగ్గర, టీచర్స్ లే-ఔట్ పార్క్ వెనుక, 30Ft. రోడ్‌ను ఆనుకొని(40x72) 318చ.గ.ల వెస్ట్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకం. 9398251099.

ఇన్నర్‌రింగ్ రోడ్ ఫేజ్-1 సమత మమత క్యాంపస్ దగ్గర వెంటనే ఇల్లు కట్టుకొనుటకు పడమర దక్షిణంకార్నర్ 130చ॥గ॥ స్థలం అమ్మబడును. 9246764887.

PONNURU

Ponnur Vidya nagar 10 cents (484 sq.yrds) plot for sale. Perfect to build Apartment complex. Ph: 8106195430

TENALI

తెనాలి చెంచుపేట డొంకరోడ్డులో కృష్ణవేణి స్కూల్ ఎదురు 700 గజాల ఖాళీ స్థలం మొత్తంగాని / విడివిడిగా గాని అమ్మబడును. సంప్ర॥ 9398582072.

GENERAL

తెనాలి-నాజరుపేట-పులిపాక వారి వీధిలో దక్షిణం ఫేసింగ్‌తో చ.గ.83-1లు స్థలము అమ్మబడును. సెల్ నెం: 83091 85345.

GNT-HYD హైవే ప్రక్కన, ORR, మేడికొండూరు దగ్గరలో CRDA& RERA అప్రూవ్డ్ వెంచర్‌లో తక్కువ ధరలో ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రి.జి. 9701486924.

స్తంభాలగరువు రెడ్డి బాలికల హాస్టల్ ఎదురు 124 గజాలు పడమర ఫేస్ స్థలం అమ్మబడును. డైరెక్ట్ పార్టీ. సం: 9642545465.

గుంటూరు పండరీపురం 1వలైన్ రామమందిరం ఎదురుగా 270 చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 83673 36999 & 79898 61555 నో మీడియేటర్స్.

గుంటూరు నవభారత్ కాలనీ 1వ లైను తూర్పు ముఖం రెండు వైపులా రోడ్డు గల 190 గజాలు ఖాళీగా ఉన్న సైట్ అమ్మకమునకు కలదు. ✆ 98485 69411.

గజం రూ.1599 అద్దంకి - దర్శి రోడ్డులో ఇళ్ళకి దగ్గరలో 111 గజాల నుండి ప్లాట్స్ కలవు. చిన్న పెట్టుబడి మీ పిల్లల భవిష్యత్తుకు పునాది. ✆ 9949659579.

లక్ష్మీపురం మెయిన్‌రోడ్డుకు 14వ రోడ్డు లైనుకు 3వ బిట్ సుమారు 570 చ॥గ॥ (తూర్పు, పడమర ఫేస్) సైట్ అమ్మకమునకు కలదు. కాల్స్ ఓన్లీ బయ్యర్స్. గుంటూరు 98855 55888.

చిలకలూరిపేట-ఒంగోలు హైవే ఫేసింగ్‌లో బొప్పూడి & పేరేచర్ల ORR దగ్గర CRDA అప్రూవ్డ్ ప్లాట్లు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో, బ్యాంక్ లోన్ సౌకర్యం. 8185861578.

గుంటూరు మార్కెట్ నుండి 7 కిలోమీటర్ల దూరంలో పొత్తూరులో నేషనల్ హైవే దగ్గరలో 363 గజాలు, 7 1/2 సెంట్లు ఖాళీస్థలం అమ్మబడును ✆ 95504 98827

పల్నాడు జిల్లా దాచేపల్లి గ్రామంలో 198.4yds 36/49.6 తూర్పు ఫేసింగ్ ప్లాట్ అమ్మకానికి కలదు. కావలసినవారు సంప్ర॥ (నో బ్రోకర్స్). Cont: 7799273654.

గుంటూరు, గుజ్జనగుండ్ల సమీపంలో పెదపలకలూరు నందు CRDA అప్రూవ్డ్ రెసిడెన్షియల్ ప్లాట్స్, CC రోడ్లు, డ్రైనేజీ, కాంపౌండ్ వాల్, ఎలక్ట్రిసిటి మొ.లకు సదుపాయాలతో. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ 7569991020.

1.25 ఎకరా మెట్టపాలెం JKC కాలేజ నుండి 6KM దూరం గోర్లవారిపాలెంకు ఉత్తరాన ప్లాట్లు లేఅవుట్లకు అతి దగ్గరలో సంప్ర. ✆ 8341941902.

గుంటూరు - చెన్నై హైవేలో చిన్నకొండ్రుపాడు సమీపంలో అతితక్కువ ధరలో ఓపెన్ ప్లాట్స్. వాయిదాల పద్ధతిలో కలదు. స్టాఫ్ కావలెను. 9985115312.

SVN కాలనీకి పడమర వైపు ఉద్యోగ నగర్‌లో ప్లాట్ నెం:216, 40అ" రోడ్, ఈస్ట్ ఫేస్, 266చ॥గ॥ స్థలం అమ్మకం/ డెవలప్మెంట్‌కు ఇవ్వబడును.9493242896.

గుంటూరు జిల్లా యడ్లపాడు మండలం మైదవోలు గ్రామపంచాయతీలో సర్వే నెం. 416/A(P), 417/P & 419 లో 1076 గజాల తూర్పు పడమర రోడ్లు గల ప్లాట్లు అమ్మకమునకు, డెవలప్మెంట్‌కు కలదు. 94411 28872.

మీరు కమర్షియల్ ప్రాపర్టీల కోసం చూస్తున్నారా... అతితక్కువ ధరలో అపార్ట్మెంట్లు ఓపెన్ ప్లాట్స్.. ఇండిపెండెంట్ హౌసెస్, పొలాలు కలవు. ✆ 9959920729.

అమరావతి రోడ్డుకు, ఇన్నర్ రింగ్‌రోడ్డుకు దగ్గరలో 700, 300 గజాల ఓపెన్ ప్లాట్ గులాబీ తోటతో సేల్. క్లియర్ టైటిల్.. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 9010334569.

LEASE

GENERAL

పేరేచర్ల ఫ్లైఓవర్ ప్రక్కన 1 ఎకరంలోఉన్న కమర్షియల్ స్థలం కాంపౌండ్ వాల్ ఉన్నది లీజుకు కలదు. ✆ 9704704794, 9381398276.

TO LET

To-let Shop Main Road, East-facing, Near Chinna Anjaneya Swamy Temple, next to Water Plant shop, Kothapet, Guntur. Contact: 9100455222

Well furnished double bedroom sharing available for bachelors very near VIP road kvp coloney. ✆ 8985344660

యాగంటి రాయల్ రెసిడెన్సి CRDA ఆఫీసు ప్రక్కన 6/12 బ్రాడీపేట గుంటూరు Flat No: 403, 2 బెడ్‌రూమ్ తూర్పు ఫేసింగ్ కమర్షియల్‌గా లేదా రెసిడెన్షియల్‌గా అద్దెకు ఇవ్వబడును. Ph: 9866360370.

2 Bhk ఇల్లు అద్దెకు గుజ్జనగుండ్ల Opp మసీద్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్, ఇండిపెండెంట్ హౌస్, 1st ఫ్లోర్, 24 గం॥నీరు కార్ పార్కింగ్ 9677285770.

బృందావన్ గార్డెన్స్ 6వలైన్ 2వ అడ్డరోడ్డు 1st ఫ్లోర్‌లో 2B/R ఇల్లు అద్దెకు కలదు. ✆ 9676766445.

చంద్రమౌళి నగర్, 6/1A క్రాస్ రోడ్, విశ్వంభర అపార్టుమెంట్, 1st ఫ్లోర్, ఫ్లాట్ నెం: G-3, 2BHK తూర్పు ఫేస్ ఫ్లాట్ అద్దెకు కలదు. ✆ 9493242896.

COMMERCIAL

గుంటూరు, పట్టాభిపురం, ప్రైమ్ హాస్పిటల్ దగ్గర, 3 ఫ్లోర్స్ బిల్డింగ్ (ఒక్కొక్క ఫ్లోర్ 1030 చ॥అ॥) ఆఫీస్/క్లినిక్స్/ల్యాబ్స్/అద్దెకు కలదు. 6309412485.

గుంటూరు, పెదకాకాని, నేషనల్ హైవే ఆనుకుని 1600 Sft గోడౌన్. క్లాత్, టైల్స్, ప్లైవుడ్ తదితర మెటీరియల్ స్టాక్ పాయింట్స్‌కు అద్దెకు. 9866111332.

గుంటూరు, లక్ష్మీపురం మెయిన్‌రోడ్, ప్రైమ్ లోకేషన్ 4అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్, (ఒక్కొక్క ఫ్లోర్ 3,750 చ॥అ॥) మొత్తం 15,000 చ॥అ॥ బ్యాంకులు, NBFCలు, క్లినిక్‌లు, ఆఫీసులు, సెలూన్‌లు, జిమ్‌లు మరియు షోరూమ్‌లకు అనువైనది. లిఫ్ట్, సెల్లార్ పార్కింగ్ సౌకర్యంతో మొత్తం గాని, ఫ్లోర్‌వైస్ గాని అద్దెకు/లీజుకు కలదు. 9985302222.

2080 sft కమర్షియల్ కాంప్లెక్స్ 2వ ఫ్లోర్, N/E కార్నర్ మెయిన్‌రోడ్డు ఫేస్, JNR కాంప్లెక్స్, డాన్‌బాస్కో ఎదురు, చంద్రమౌళీనగర్, GNT -7. 9885064959.

TO-LET
COMMERCIAL GODOWN
10,000+3000=13,000 sft
Total 40 KWH Power Capacity
40 Feet Roads both side
LOCATION :- Nearest Vignan Colleges, Pedapalakalur, Guntur, Indian Oil Petrol bunk
Cell : 9705260089 9848036039

విజయవాడ నుండి గుంటూరు హైవే రోడ్డులో మంగళగిరి టిడిపి స్టేట్ ఆఫీస్ Opp.4000sft కమర్షియల్ ఆఫీసులకు/అద్దెకు నో.బ్రోకర్స్. Ph: 9346642898.

అద్దెకు గోడౌన్ అందుబాటులో ఉంది. విస్తీర్ణం: 3000చ॥అ॥ ప్లాటు నెం:3, వివేకానంద కో-ఆపరేటివ్ సొసైటి, వాసవీనగర్, మెయిన్‌రోడ్, గుంటూరు. ✆ 99491 86668

అన్ని వసతులతో కూడిన తరగతి గదులు సాయంత్రం & ఉదయం అకడమిక్ ట్యూషన్స్ & కోచింగ్‌లకు అద్దెకు ఇవ్వబడును. అన్నపూర్ణ నగర్, గోరంట్ల. 9392894999.

WANTED

మంగళగిరి నుండి 5కిలోమీటర్ల పరిధి లో 4000sqft గోడౌన్ కావలెను (స్టీల్ డోర్స్ మరియు విండోస్ కొరకు) ✆ 9100994692.

JOBS

10th / Inter / ITI for Helpers / Coordinators (Outstation) from GNT assp. interested contact: ✆ 8897955558 , 9246613599.

Wanted area sales manager. Q:Inter/Degree. min exp 2Yrs in building material industry. S:30K-40K Ema Timbers, GNT. 9989920203

Wanted Generator Marketing Sales Executives and Service Engineers and Freshers can also apply. Work Place: Guntur City. Local Candidates Preferable. Srivatsasa Energy Pvt Limited Contact: 73309 18143. Mail ID: srivatsasaes@gmail.com

Foreign Edn: Wanted Exp Receptionist (F) & VISA Counsellor. Skills: MS Office & Fluency English, Shimi Consultancy, Opp:Sitaramaiah School, Lakshmipuram, GNT 8096277999.

Wanted Asst. Manager Accounts, Qua: CA/ CMA Inter min skills: Tally Prime/ ERP 9 exp: 5years, Joining immediately, Location: Guntur. Cont: 9133399257.

Wanted Male/ Female architects/ Interior designers/ 3D Designers with experience in residential & Commercial interior projects to work in an interiors company in Guntur. Attractive Salary & Incentive - 7230000999.

Wanted Experienced persons in residential & Commercial interior projects to work in an interiors company across AP & TG. Attractive Salary & Incentive - 7230000999.

Wanted Sales boy in office: Any Degree - Salary 10,000 - 12,000, Female Staff: Any Degree + Tally knowledge - Salary 12,000 - 15,000. Contact: Vasu Surgicals, Women's College Road, Opp: Airtel Show Room, GNT. 9949969512.

Wanted Teachers 2nd to 5th English (Lady Teachers) PET (Male) Katuri Public School, Lalpuram, Guntur. Ph: 9490114496.

Wanted Graduate with Computer & Social Media Experience to work in Bharatiya Vidya Bhavans School at Guntur. Email: bhavansguntur@gmail.com Cell : 9124519444.

Wanted qualified & exp. Teachers in Maths, Hindi, English & Biology for a reputed School in Kali Gardens Ashram Nambur. Salary is not a constraint for deserving candidates. Interested candidates mail resumes to prrao56@gmail.com or what's app 9059910853.

Wanted Teachersa Tiny Tots School seeks qualified Maths Teachers (B.Ed./ B.Tech) for Classes III-VI. English fluency is mandatory. Attractive salary. Ph: 9491475531.

Wanted site supervisors to work in Amaravati Capital area and Guntur City for construction company. Ph: 99639 23284, 91601 10560.

Wanted Marketing Executives & Electrician, Office: near RTO Office, GNT, Exp: 0 to 2 yrs. ✆ 9177721609.

Wanted BTech, MCA, MSc (CS) and training and placement program on Oracle database. Duration: 30daus, Ph: 7671978055

ప్రముఖ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో పని చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. జీతం 30000/- అర్హత: డిగ్రీ, ✆ 9490866938.

గుంటూరు పట్టణములో ఏ.టి. అగ్రహారము నందు గృహములో ఉండుటకు వాచ్‌మెన్ మరియు గృహములో పని చేయుటకు భార్యభర్త కుటుంబముతో కావలెను. రూము ఇవ్వబడును. వయస్సు 45 సం॥లలోపు ఉండవలెను. ✆ 9398991579.

బెంజ్ మరియు ఫార్చునర్ కారు నడుపుటకు అనుభవము కలిగిన డ్రైవరు గుంటూరు పట్టణములోని ఏ.టి. అగ్రహారము నందు గృహమునకు కావలెను. ✆ 9666027239.

ఫోటోషాప్, కొరెల్‌డ్రా, ఆర్ట్‌డైరెక్టర్స్, త్రీడి వీడియో ఎడిటర్, డిజిటల్ మీడియా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్ మేనేజర్స్, ఫ్లెక్స్ ప్రింటర్స్, ఫిట్టర్స్ కావలెను. 9966696993

విజయవాడలోని ప్రముఖ విద్యాసంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 9182513039

డెంటల్ క్లినిక్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. (Word / Excel / Data Entry) జీ: 13000, 10.30-8pm. ✆ 6302243437

గుంటూరు శ్యామలనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో పనిచేయుటకు మరియు హాస్పిటల్ నందు వాచ్‌మెన్ ఆయాగా పని చేయుటకు భార్యభర్తలు కావలెను. ఉచిత వసతి. ✆ 9133430333, 8019559657, 9949125425.

గుంటూరు, బృందావన్‌గార్డెన్స్ విద్యార్థినుల వసతి గృహంలో పని చేయుటకు వార్డెన్లు (F) అ॥ డిగ్రీ, వంట మనుషులు కావలెను. కూరగాయల కటింగ్, కుకింగ్‌లో అనుభవం వారు సంప్ర: 7989653455.

గుంటూరు నగరంలో పని చేయుటకు సైట్ ఇంజనీర్స్ కావలెను. Qul: B.Tech Civil ✆ 9951052345.

గుంటూరు ITC దగ్గర పర్యవేక్షించుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, ఎలక్ట్రీషియన్, గార్డ్స్ కావలెను. జీతం: 21-16k. 12గం॥ల డ్యూటీ. అ॥10th. 9100097782.

గుంటూరు, అరండల్‌పేటలోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు డిగ్రీ అర్హత కలిగి మంచి అనుభవం ఉన్న లేడీ రిసెప్షనిస్ట్ వెంటనే కావలెను. అర్హత అనుభవాన్ని బట్టి జీతం ఇవ్వబడును. ✆ 8341294946

బాపట్ల (గుంటూరు) జిల్లా రేపల్లె దగ్గరున్న భారత్ పెట్రోల్ బంక్‌లో మేనేజర్ కమ్ ఆల్‌ఇన్‌వన్‌గా పనిచేయుటకు ఆసక్తి, అనుభవం గలవారు కావలెను. వసతి + మంచి జీతం. ✆ 9246164672.

వంకాలయపాడులోని ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు రెడిమిక్స్ ప్లాంట్ ఆపరేటర్ కావలెను. 2y-3y అనుభవం గలవారు సంప్ర॥ 8019319415.

విశ్రాంతి ఉద్యోగులకు శుభవార్త ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు గుంటూరులో వెంటనే కావలెను. ఫోన్ 9490706437.

సీసీటీవీ & నెట్‌వర్కింగ్ వర్క్‌కి ఎక్స్‌పీరియన్స్‌డ్ మరియు ఫ్రెషర్స్ కావలెను (లొకేషన్: హైదరాబాద్, చెన్నై) ✆ 9731722666 / 9731567105

నరసరావుపేటలో పువ్వాడ హాస్పిటల్‌కు ఆప్తమాలజిస్ట్ డాక్టర్ గారు కావలెను. Contact: ✆ 9848214277.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు Junior/ Senior Accountantగా పనిచేయుటకు పురుషులు కావలెను. విద్యార్హతలు : B.Com / M.Com, M.S. Office వయస్సు 30-45 సంవత్సరములపైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు ఫోన్ 8978480429.

ప్రముఖ విద్యాసంస్థలో పని చేయుటకు Office Boys కావలెను. వయస్సు 20 నుండి 35 మధ్యలో ఉండవలెను. జీతము 13000/- మరిన్ని వివరములకు సంప్రదించగలరు ఫోన్ 8978480435.

శ్రీ కాశీ వైశ్యసత్ర సంఘం గుంటూరు ఆఫీస్ నందు కంప్యూటర్ అనుభవం DTP వర్క్ చేయుటకు ఆఫీస్ ఇంచార్జ్‌కావలెను. 9866228989, 9441115559.

SR Image Estate, గుంటూరులో పనిచేయుటకు రియల్ ఎస్టేట్ రంగంలో అనుభవం గల సీనియర్ అకౌంటెంట్ మరియు సూపర్‌వైజర్లు కావలెను. 9885510799, 8465845211.

గుంటూరులోని ప్రముఖ అపార్ట్‌మెంట్స్ విల్లాస్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పని చేయుటకు అనుభవం కలిగిన సైట్ ఇంజనీర్స్, సూపర్‌వైజర్స్ కావలెను. 9666618459.

గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పనిచేయుటకు టి మాస్టర్, ఆపరేషన్స్ మేనేజర్, కిచెన్ సూపర్‌వైజర్, ఫ్లోర్ మేనేజర్, హెచ్.ఆర్. మేనేజర్, కెప్టెన్స్, స్టాల్ బాయ్స్, వెయిటర్స్ కావలెను. 6305054647.

ప్రముఖ యూజ్డ్ టూవీలర్ ఫైనాన్స్ సంస్థ నందు పొన్నూరు, రేపల్లె, తెనాలి, నరసరావుపేటలలో పార్ట్‌టైమ్ ఫీల్డ్‌వర్క్ చేయుటకు సొంత టూవీలర్ గల యువకులు కావలెను. నో టార్గెట్ నెలకు 20 నుండి 30 వేల వరకు సంపాదన. 99891 12422.

సైట్ సూపర్‌వైజర్స్ కావలెను. రాజధాని అమరావతిలోని ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ కొరకు టూవీలర్ కలిగిన వారు సంప్ర॥ ✆ 9000423546.

ప్రముఖ స్టార్ హోటల్ "గీతా రీజెన్సీ" నందు పనిచేయుటకు రుబ్బింగ్, కెప్టెన్స్, వెయిటర్స్, కిచెన్ అసిస్టెంట్స్, రూమ్ సర్వీస్ వెయిటర్స్, ఆర్డర్ టేకర్స్, హౌస్ కీపింగ్ బాయ్స్, కాఫీ స్టాల్, స్టోర్ కీపర్స్, రెస్టారెంట్ ఇంచార్జి మరియు కన్‌స్ట్రక్షన్ సూపర్ వైజర్స్ వెంటనే కావలెను. అనుభవమును బట్టి ఆకర్షణీయమైన జీతం. సంప్ర. 4/1, అరండల్‌పేట గుంటూరు. 9949077525.

హిందూ కాలేజ్, గుంటూరు, డిగ్రీ స్థాయిలో Mathematics సబ్జెక్ట్ బోధించుటకు అధ్యాపకులు కావలెను. Resume 9705380196, వాట్సాప్ పంపగలరు.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఏజెన్సీస్, గుంటూరు వారికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, అనుభవం ఉన్న (TATA AC & APPI ఆటో) డ్రైవర్స్ కావలెను. అనుభవమును బట్టి జీతం 15 to 20 వేలు. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. 9989384423.

అత్యద్భుతంగా అభివృద్ధి పరుస్తున్న మా ఫామ్ ల్యాండ్ ప్రాజెక్టును మార్కెటింగ్ చేయుటకు అభ్యర్థులు కావలెను. మంచి కమీషన్ + ఇన్సెంటివ్స్ + గిఫ్ట్స్ + ఫారిన్ ట్రిప్స్ కలవు. ఒక్కసారి విజిట్ చేసి చూడండి. 0863-4616071.

ప్రముఖ హాస్పిటల్ గుంటూరులో అనుభవం కల మార్కెటింగ్ మేనేజర్స్, టెలికాలర్స్, రిసెప్షనిస్ట్ ఫార్మసిస్ట్, హెల్పర్స్, క్యాంటీన్ టీమ్ కావలెను. 9581767888.

కావలెను. ఆఫీస్ బాయ్/గుమస్తా జీ: 15K - 20K., అకౌంటెంట్ జీ: 20K - 28K. లోకల్ వారికి ప్రాధాన్యత. KK డిస్ట్రిబ్యూటర్, GNT ✆ 9393922448.

7-10th క్లాస్ (స్టేట్ సిలబస్) మ్యాథ్స్ టీచర్ కావలెను & స్కూల్ ఆఫీస్‌లో కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. దరహాస్ స్కూల్ గోరంట్ల ✆ 9392894999.

గుంటూరులోని ప్రముఖ హాస్పిటల్ నందు 1) రిసెప్షనిస్ట్ (M/F) 2) నర్సింగ్ స్టాఫ్ (M/F) 3) డ్యూటీ డాక్టర్స్ 4) ఆయాలు కావలెను. ✆ 9848164623.

ప్రముఖ MNC కంపెనీలో పార్ట్/ఫుల్ టైమ్ చేయుటకు ఆడ,మగవారు కావలెను. Qul: 10th, ఇంటర్, డిగ్రీ & హౌస్‌వైఫ్స్ సంప్ర॥ 9592989597.

గుంటూరు విద్యానగర్‌లో సా॥ 4-8 pm వరకు పిల్లల సంరక్షణకు బాధ్యతాయుతమైన మహిళా సంరక్షకురాలు కావలెను. జీ॥ 6 వేలు, బైక్ మస్ట్. 8332015555.

ఓల్డ్ గుంటూరు టీ క్యాంటీన్ మరియు సిగరెట్ షాపులో క్యాషియర్ కావలెను. టైమింగ్స్ : 5AM to 2PM సంప్ర: 97033 41808

ఆర్వి డిజిటల్స్ - తిరుపతి సందు పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్స్ (ఫోటోషాప్, కోరల్ డ్రా తెలిసినవారు), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 86880 56789.

గుంటూరులో ప్రముఖ సంస్థ ఈజీ లోన్స్ నందు టెలికాలర్స్ (లేడీస్) కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ, అనుభవంకి అనుగుణంగా జీతం+ ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సెల్: 94916 67046, 88866 00064

Exp. ఆయాలు / వార్డ్ బాయ్స్ నర్సులు కావలెను. జీతం: 21000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. Hydలో. Ph: 8096770770/ 9985601234.

SSC ఇంటర్నేట్, తెనాలి టౌన్‌లో పనిచేయుటకు "టెక్నీషియన్స్" కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 87127 78265.

చందన షాపింగ్ మాల్‌కు స్టాఫ్ కావలెను
నరసరావుపేటలో నూతనంగా ప్రారంభం కానున్న చందన షాపింగ్ మాల్‌కు క్రింది స్టాఫ్ కావలెను.
● ఫ్లోర్ మేనేజర్ ● సేల్స్ ఎగ్జిక్యూటివ్స్
● రిసీవర్స్ ● క్యాషియర్స్
● I.T. ఎగ్జిక్యూటివ్స్ ● సెక్యూరిటీ
● హౌస్ కీపింగ్ ● HR ఎగ్జిక్యూటివ్స్
● ఎలక్ట్రీషియన్స్ ● వాలెట్ డ్రైవర్స్.
అనుభవాన్ని బట్టి జీతం + ఇన్‌సెంటివ్ + బోనస్; P.F, E.S.I. etc.,
ఆసక్తి కలవారు బయోడేటాతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.
తే: 2-9-2026, ఉ. 10 గం॥ నుంచి
వేదిక : విజయకుమార్ లక్ష్మీదేవి కళ్యాణ మండపం సత్తెనపల్లి రోడ్, నరసరావుపేట
వివరాలకు : 9100298885 9133388209

WANTED
SITE INCHARGE
(MALE)
Qul: ITI/ Diploma
Salary: 25K
Tripurantakam
✆ 92475 21556

FACULTY/ TEACHERS

Wanted Teachers : English & Study Hours, Santhan High School 8th Line, A.T. Agraharam, Guntur. ✆ 9652533316, 9440511175.

DRIVERS

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలో గూడ్స్ వాహనం నడుపుటకు డ్రైవర్లు కావలెను. సంప్ర ✆ 80080 94129.

ACCOUNTING

Wanted Accountant Q: Graduate /CA or CMA Inter with experience of Accounts in Tally & having MS Excel, word knowledge to work at Coldstorage & Chillies business at Guntur. ✆ 9394152990.

గుంటూరు బార్ అసోసియేషన్‌లో పనిచేయుటకు అకౌంటెంట్ రిటైర్డ్ ఎంప్లాయ్ (జెంట్స్) కావలెను. జీతం 15K 9-5pm ✆ 9848740118, 9885834560.

MEDICAL

గుంటూరు రిటైల్ మెడికల్ షాపులో పనిచేయుటకు రిటైల్ & హోల్‌సేల్‌లో అనుభవమున్న జెంట్స్ స్టాఫ్ కావలెను. 40 సం॥లోపు లోకల్‌వారు మాత్రమే. ✆ 9849888860.

SECURITY GUARDS

Wanted ex army Persons to work as Security Guards at Nambur - 8331029045.

కంతేరు & కాకానిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12Hrs. Duty. వ: 45 సం॥లోపు. సంప్ర: శ్రీనివాస్: 8830536175, రవి: 8099941234.

బాపట్ల జిల్లా ముప్పవరం గ్రామం దగ్గర ఒక ప్రముఖ కంపెనీకి సెక్యూరిటీ S.O Ex Service (Army) man కావలెను. 12 Hr కి 24500, సెక్యూరిటీ గార్డ్స్ కి 19500/-, లేడీ సెక్యూరిటీ గార్డ్స్ 16500/- జీతం ఇవ్వబడును. ESI, PF కలవు. ph: 9700970799, 9392027499

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

Book your 5 lines Classified Colour	5 lines Classified B/W
Rs.770/-	Rs.650/-
3Ads Package Rs.1945/-	3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

(c) eenadu

బాపట్ల
•బాపట్ల •రేపల్లె •వేమూరు

పట్టా ఇచ్చి.. పట్టించుకోలేదు

లబ్ధిదారులకు నెరవేరని సొంతింటి కల

కర్లపాలెం, న్యూస్‌టుడే: పేద సొంతింటి కల నెరవేర్చేందుకు పేదలందరికీ ఇళ్ల పథకాన్ని గత వైకాపా ప్రభుత్వం చేపట్టింది. అందుకు ప్రభుత్వ, ప్రైవేటు భూములతో పాటు పంట భూములు సేకరించింది. అందులో లేఔట్లు వేసి ప్లాట్లుగా విభజించి, లాటరీ ద్వారా లబ్ధిదారులకు కేటాయించి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. తర్వాత పట్టణంతోకే కాలనీలో కనీస మౌలిక వసతులు లేక లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టలేని పరిస్థితి. సొంతింటి కల సాకారమవుతుందని భావించిన వారికి నిరాశే మిగిలింది.

రూ.లక్షలు వెచ్చించి నిరుపయోగం.. పేదల గృహ నిర్మాణాలకు పట్టాలు ఇచ్చేందుకు అధికారులు లేఔట్లు వేసి ఉపాధి హామీ నిధుల రూ. లక్షలు వెచ్చించి, చదును చేసి మెరకలు తోలారు. సరిహద్దు రాళ్లు వేసి వదిలేశారు. పలు లేఔట్లు లోతట్టు ప్రాంతాల్లో ఉండటంతో చిన్నపాటి వర్షానికే నీరు నిలిచి, గృహ నిర్మాణాలకు అనువుగా లేవు. బాపట్ల నియోజకవర్గంలో బాపట్ల మండల పరిధిలో 3,200 మందికి, కర్లపాలెం మండలంలో 988 మందికి, పిట్టలవానిపాలెం మండలంలో 748 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఒక్కటంటే ఒక్కటి ప్రారంభానికి నోచుకోలేదు. కూటమి ప్రభుత్వమైనా స్పందించి గృహ నిర్మాణాలకు కనీస సౌకర్యాలు కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. గత ప్రభుత్వంలో పేదలను గుర్తించి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు, కానీ గృహ నిర్మాణాలకు నోచుకోలేదని కర్లపాలెం గ్రామానికి చెందిన ఉమామహేశ్వరరావు తెలిపారు. కూటమి ప్రభుత్వం స్పందించి గృహ నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని కోరారు.

కర్లపాలెంలో పిచ్చి మొక్కలతో నిండిన లేఔట్

వాహనచోదకులకు తప్పని అవస్థలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం మోళ్లగుంట శివారు పంట కాలువ వంతెన శిథిలావస్థకు చేరింది. దీనికితోడు అప్రోచ్ రోడ్డు పాడవడంతో వంతెన ఎక్కిదిగేటప్పుడు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఈ మార్గం నుంచి అడవిపాలెం, గంగడిపాలెం, మృత్యుంజయపాలెం, జొన్నావారిపాలెం తదితర గ్రామాల ప్రజలు నిజాంపట్నం మండలం అడవులదీవికి రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా రాత్రివేళ ఎప్పుడు ఏ ప్రమాదానికి గురవుతామోనని ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు వంతెన నిర్మాణం చేపట్టేలోగా రోడ్డు అప్రోచ్‌కు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

మోళ్లగుంట శివారులో శిథిలమైన వంతెన, పాడైన అప్రోచ్

ప్రమాదం అంచున ప్రయాణం

కొల్లూరు, న్యూస్‌టుడే: స్థానిక లాకుల వంతెనకు ఇరువైపులా ఉన్న గోడల పక్కన పేరుకుపోయిన మట్టి పాదచారులు, ద్విచక్ర వాహనదారులకు ప్రాణసంకటంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ వంతెనపై ప్రయాణం ప్రమాదం అంచున సాగుతున్నా పట్టించుకునే వారే లేరు. అసలే ఇరుకైన వంతెన.. దీనికి తోడు ఇరువైపులా అడుగు మేర మట్టి మేటలు పేరుకుపోవడంతో మరింత ఇరుకుగా మారింది. దీనివల్ల లారీల లాంటి భారీ వాహనాలు ఎదురుగా వచ్చిన సమయంలో ద్విచక్ర వాహనదారులు విధిలేని పరిస్థితుల్లో ఈ మట్టి మేటల మీదుగా ప్రయాణించక తప్పడం లేదు. ఇలా చేసే సమయంలో ఎదురుగా భారీ వాహనం కనుక వస్తే జారిపడిపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. లంక గ్రామాల నుంచి వందలాది మంది విద్యార్థులు సైకిళ్లపై కొల్లూరులోని విద్యాసంస్థలకు ప్రతి రోజూ రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా వీరు మట్టి మేటల కారణంగా ఈ వంతెనపై ప్రమాదానికి గురవుతున్నారు. ప్రతి రోజూ మూడు వందలకు పైగా ఇసుక, ఇటుక, బొగ్గు, ఊక (వరి పొట్టు), వ్యవసాయ ఉత్పత్తులను తరలించే భారీ వాహనాలు ఈ వంతెన గుండా రాకపోకలు సాగిస్తుంటాయి. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, ప్రయాణికులను చేరవేసే వాహనాలకు లెక్కే లేదు. శిథిలావస్థకు చేరిన బ్రిటిష్ కాలంనాటి ఈ లాకుల వంతెన స్థానంలో కొత్తది నిర్మించాలని దశాబ్దకాలంగా కోరుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త వంతెన నిర్మాణం సంగతి ఎలా ఉన్నా కనీసం లాకుల వంతెన గోడల పక్కన పేరుకుపోయిన మట్టిని తొలగించి, ప్రమాదాలను నివారించాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై స్పందించిన జలవనరుల శాఖ ఏఈ రవిబాబు వంతెన గోడల పక్కన పేరుకు పోయిన మట్టిని వెంటనే తొలగిస్తామని తెలిపారు.

కొల్లూరు లాకుల వంతెన గోడలకు ఇరువైపులా పేరుకుపోయిన మట్టి

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

అమృతలూరు, న్యూస్‌టుడే: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, పారామెడికల్ సిబ్బంది శనివారం నిరసన తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తమను క్రమబద్ధీకరించాలని, కుటుంబ సభ్యులకు దూరంగా ఉద్యోగాలు చేస్తున్నవారిని తమ మండలాలకు బదిలీచేయాలంటూ తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వైద్యాధికారిణి వెంకటలక్ష్మికి అందజేశారు. చంద్రశేఖర్, సంతోష్‌కుమారి తదితరులు ఉన్నారు.

రాత్రంతా జనం జాగారం

నిజాంపట్నం, న్యూస్‌టుడే: ఓ వైపు వేసవిని తలపిస్తున్న ఎండలకు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతుండగా మరోవైపు విద్యుత్తు కోతలతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మండలంలో శుక్రవారం రాత్రి 11 నుంచి తెల్లవారుజామున 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. దీంతో జనం జాగారం చేయాల్సి వచ్చింది. రాత్రి సమయాల్లో కోతలు లేకుండా చూడాలని ఆ శాఖ అధికారులను ప్రజలు కోరుతున్నారు. సాంకేతిక సమస్య కారణంగా సరఫరా నిలిచిందని ఆ శాఖ ఏడీ సురేష్‌బాబు తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

రేపల్లె అర్బన్: రేపల్లెలో 33 కేవీ విద్యుత్తు లైను ఏర్పాటు దృష్ట్యా ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైల్వేస్టేషన్ నుంచి తాలూకా, రింగురోడ్డు, ప్రభుత్వ ఆసుపత్రి, వినాయకుని గుడి వరకు రహదారికి రెండు వైపులా, పల్స్ వైద్యశాల నుంచి రాజ్యలక్ష్మి థియేటర్ వరకు సరఫరా ఉండదని చెప్పారు.

వెద.. మిగిలింది వ్యధ

మెరక భూముల్లో ఎండుతున్న పైర్లు

తుమ్మలపాలెం (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి సాగు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం, అధికారులు సాగు వద్దన్నా రైతులు వెద పద్ధతిలో సాగును మొదలు పెట్టారు. అడపాదడపా కురుస్తున్న వర్షాలకు మొక్క పైకి వచ్చిందే కానీ తగిన వర్షాలు లేక, పంట కాల్వలకు సాగు నీరు అందక పైర్లు ఎండుముఖం పడుతున్నాయి. మాగాణి భూములు ఒకసారి తడిస్తే ఎండటానికి రోజుల సమయం పడుతుంది. వీటిల్లో వెద పైర్లు బాగానే ఉన్నాయి. కానీ మెరక, ఇసుక నేలల్లో వెద పైర్లు మాత్రం ఎండ తీవ్రతకు త్వరగా బెట్టతీస్తున్నాయి. దీంతో రైతులు పైర్లను కాపాడేందుకు ఆయిల్ ఇంజిన్‌లు, ఉచిత విద్యుత్తును ఉపయోగించి నీటి తడులు అందిస్తున్నారు. నీరు త్వరగా ఆవిరి కాకుండా ప్రత్యేకంగా స్ప్రింక్లర్లను ఉపయోగించి పైరును బెట్ట నుంచి రక్షిస్తున్నారు.

ఆదుకుంటున్న ఉచిత విద్యుత్తు

పగటి పూట అందిస్తున్న ఉచిత విద్యుతు రైతులకు ఈ సమయంలో ఎంతో మేలు చేస్తోంది. రైతులు తమ పొలాల్లో ఏర్పాటు చేసిన ఉచిత విద్యుతు మీటర్ల ద్వారా నీటిని బోర్ల ద్వారా తోడుతూ పొదుపు చేసేందుకు స్ప్రింక్లర్లను ఉపయోగిస్తున్నారు. వాస్తవానికి వీటిని రబీలో సాగు చేసే వేరుసెనగ పైర్లకు ఆరుతడులు అందించేందుకు ఉపయోగిస్తారు. కానీ ఈ సారి వాతావరణ పరిస్థితుల ప్రభావంతో ఖరీఫ్‌లోనే వరి సాగుకు అందించాల్సి వస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. తీరంలోని చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం, పిట్టలవానిపాలెం, కర్లపాలెం ప్రాంతాల్లో రైతులు ఇలా వెద పైర్లను కాపాడే యత్నం చేస్తున్నారు. చమురు ఖర్చు వారానికి రూ. 1500 నుంచి రూ. 2వేలు అవుతోందని తుమ్మలపాలేనికి చెందిన రైతు శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎంత నీరుపెట్టినా పైరు బెట్టకు వస్తోందన్నారు. వానలు పడకుంటే కష్టమేనని చెప్పారు.

తుమ్మలపాలెం వద్ద వెద పైరుకు నీటి తడులను అందిస్తున్నారిలా..

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చందోలు ఎస్సై మాధవరావు అన్నారు. మండలంలోని మంతెనవారి పాలెం ఉన్నత పాఠశాలలో శనివారం మత్తు పదార్థాలు, బాల్య వివాహాలు, రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడంపై అవగాన సదస్సు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ బాలికలు ఉన్నతంగా చదువుకుని ప్రయోజకులు కావాలన్నారు.

ఏఆర్వోలకు కలెక్టరేట్‌లో శిక్షణ

బాపట్ల, న్యూస్‌టుడే: సర్ ప్రక్రియలో ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి విచారించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. సర్ కోసం నూతనంగా నియమితులైన ఏఆర్వోలకు కలెక్టరేట్లో శనివారం రాత్రి నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. అభ్యంతరాల స్వీకరణలో నమోదైన అర్జీలను సెప్టెంబరు పదిలోగా విచారించాలని సూచించారు. 2002 ఓటర్ల జాబితా, ప్రస్తుత సర్ ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేర్లను ఓటర్లు ఎన్నికల సంఘం వెబ్‌సైట్లలో పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే ఎన్నికల సంఘం హెల్ప్‌లైన్ 1950కు కాల్ చేయాలని సూచించారు. ఆన్‌లైన్లో ఓటర్ల జాబితాలో తమ, కుటుంబ సభ్యుల పేర్లు పరిశీలించుకోవచ్చన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేకపోయినా, చిరునామా, పేరు, ఇంటి పేరులో తప్పులు ఉంటే ఎన్నికల అధికారులను సంప్రదించి ఈసీ నిబంధనల ప్రకారం దరఖాస్తులు, అభ్యంతరాలు సమర్పించాలని చెప్పారు.

తాగునీటి అవసరాలకే నీరు విడుదల

కూచినపూడి(నిజాంపట్నం), న్యూస్‌టుడే: మండలంలోని ప్రజల తాగునీటి అవసరాల కోసం జలవనరుల శాఖ అధికారులు కూచినపూడి పంట కాల్వకు నీటిని విడుదల చేయనున్నారని సాగునీటి సంఘం అధ్యక్షుడు రాగం కల్యాణ్ తెలిపారు. శనివారం ఆయన కూచినపూడిలో విలేకర్లతో మాట్లాడుతూ రైతులు తొందరపడి నాట్లు వేయవద్దని సూచించారు. కూచినపూడి, బొర్రావారిపాలెం, ప్రజ్ఞం తాగునీటి చెరువులు నింపేందుకే అధికారులు కాల్వకు నీరు విడుదల చేస్తున్నారన్నారు. రైతులు సహకరించాలని కోరారు.

భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానం అవసరం

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: విద్యార్థులు భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని బాపట్ల ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి యెన్నం ప్రియాంక అన్నారు. పట్టణంలోని బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఆలుమ్ని సెల్ ఆధ్వర్యంలో 'వీఎల్ఎస్ఐ ఫ్రమ్ సిలికాన్ టు ఫ్యూచర్' అనే అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రియాంక మాట్లాడుతూ ప్రస్తుతం ఈ రంగంలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నట్లు చెప్పారు. ఈసందర్భంగా ప్రియాంకను అధ్యాపకులు సత్కరించారు. ప్రిన్సిపల్ సీహెచ్.హిమబిందు, వైస్ ప్రిన్సిపల్ హరిత, సీఎస్ఈ, ఈసీఈ, ఎస్ అండ్ హెచ్ విభాగాధిపతులు వెంకటేశ్వరి, మహాలక్ష్మి, సువర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించండి

బాపట్ల, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని స్టాఫ్‌నర్సులు, పారామెడికల్ సిబ్బంది సంఘం నేత కూరపాటి సత్యంరాజు డిమాండ్ చేశారు. ప్రాంతీయ ఆసుపత్రిలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఒంటి కాలిపై ఉద్యోగులు నిలబడి, నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఒప్పంద ఉద్యోగులకు బదిలీల అవకాశం కల్పించాలని కోరారు. నర్సులు కల్పన, అనూరాధ, శాంతి మనోజ, నళిని, సుధ, ఎల్టీలు నీలిమ, సునీత పాల్గొన్నారు.

టెట్ రద్దు చేయాలని డిమాండ్

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలని, ప్రత్యేక టెట్‌లో అందరికీ పాస్ మార్కులు 40 శాతానికి తగ్గించాలని యూటీఎఫ్ బాపట్ల జిల్లా కార్యదర్శి కాంతారావు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో సీఐటీయూ, ప్రజా సంఘాల మద్దతుతో రేపల్లెలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ బాపట్ల జిల్లా కోశాధికారి సీహెచ్ మణిలాల్, నాయకులు సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, కోటేశ్వరరావు, రాంబాబు, రవీంద్ర, రాజు, భూషణం తదితరులు పాల్గొన్నారు.

పోతుమర్రు కుర్రాడి ప్రతిభ

వేమూరు: ఈ ఏడాది యూజీసీ-నెట్ జూన్‌లో నిర్వహించిన పోటీ పరీక్షలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఫలితాలు వెల్లడించింది. అందులో భాగంగా ఎకనామిక్స్‌లో వేమూరు మండలం పోతుమర్రుకు చెందిన వేజండ్ల నాగరాజు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అర్హత సాధించారు.

నాయకత్వ లక్షణాలు అవసరం

బాపట్ల, న్యూస్‌టుడే: పాఠశాల దశ నుంచే విద్యార్థులు సేవా భావం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని డీఎస్పీ చంద్రమౌళి అన్నారు. ప్రోడిజీ విద్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు అందజేసి, ప్రమాణం చేయించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు, జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాసరావు, పార్థసారథి పాల్గొన్నారు.

క్రీడలతో మనోవికాసం

ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ఏడీ ప్రసూనరాణి, ఆచార్యులు నివాళి

బాపట్ల, బాపట్ల అర్బన్, గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), నగరం, న్యూస్‌టుడే: క్రీడలు ఆడటం ద్వారా శారీరక దృఢత్వం, మనోవికాసం కలుగుతాయని వ్యవసాయ కళాశాల ఏడీ పి.ప్రసూనరాణి అన్నారు. వ్యవసాయ కళాశాల, ఎన్టీఆర్ ఏజీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవంలో ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎన్టీఆర్ ఏజీ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఏడీ ఎంఎస్ బేగ్ మాట్లాడారు. బాపట్ల మండలం పెద్ద గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు ఎ.శ్రీనివాసరావు, బాపూజీ రెడ్డి పాల్గొన్నారు. చెరుకుపల్లి మండలం గుళ్లపలి జడ్పీఉన్నత పాఠశాలలో పీడీ టి.బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో పలు క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. హెచ్ఎం కవిత రిబ్బన్ కత్తిరించి పోటీలను ప్రారంభించారు. నగరంలోని శ్రీ వెలగపూడి రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వేడుకలో ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు క్రీడల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. వ్యాయామ అధ్యాపకులు ఊడా సాంబమూర్తి పాల్గొన్నారు. చుండూరు మండలం యడ్లపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డీఈవో శ్రీనివాససింగ్ పాల్గొన్నారు. వేమూరు మండలం జంపని, భట్టిప్రోలు మండలం వెల్లటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో, రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు.

చెరుకుపల్లి: పోటీలను ప్రారంభిస్తున్న హెచ్ఎం కవిత

నగరం: క్రీడాకారులతో కళాశాల యాజమాన్యం

మాతృభాష పరిరక్షణ అందరి బాధ్యత

బాపట్ల అర్బన్, నగరం, రేపల్లె అర్బన్, భట్టిప్రోలు, వేమూరు, చుండూరు, న్యూస్‌టుడే: మాతృభాష పరిరక్షణ అందరి బాధ్యతని, తెలుగులో మంచి ప్రావీణ్యం సంపాదిస్తే, దాని ఆధారంగా ఇతర భాషలను సులభంగా నేర్చుకోవచ్చని వక్తలు పేర్కొన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని శనివారం బాపట్ల, రేపల్లె, చుండూరు నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గిడుగు రామ్మూర్తిపంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. బాపట్ల మండలం పెద్ద గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పద్య పఠనం, 'తెలుగులో మాట్లాడదాం' అనే అంశంపై వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఉపాధ్యాయులు నాగరాజు, ఎ.శ్రీనివాసరావు, బాపూజీ రెడ్డి పాల్గొన్నారు. చుండూరు మండలం యడ్లపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు భువన విజయం స్కిట్‌ను ప్రదర్శించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాససింగ్, ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు. నగరం బాలయేసు ఉన్నత పాఠశాల, ఉల్లిపాలెం, మంత్రిపాలెం, పెద్దవరం, పెదపల్లి, ధూళిపూడి, చినమట్లపూడి ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. శ్రీవెలగపూడి రామకృష్ణ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు చేపట్టారు. తెలుగు పండితులను సన్మానించారు. రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గిడుగు వెంకటరామమూర్తి పంతులు చిత్రపటానికి నివాళి అర్పించారు. ప్రిన్సిపల్ రవిచంద్రకుమార్, వైస్ ప్రిన్సిపల్ సుభాషిణి, అధ్యాపకులు నరసయ్య, భాస్కరరావు, బాలగురవయ్య, అనూష, శ్రీనివాస్, సురేష్‌కుమార్ పాల్గొన్నారు. వేమూరు మండలం జంపని ఉన్నత పాఠశాలలో బాలికలు నృత్య ప్రదర్శన చేశారు. తెలుగు భాషా పండితులను సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు బదరీనారాయణ పాల్గొన్నారు. భట్టిప్రోలు మండలం వెల్లటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల తెలుగు తల్లి, ఇతర వేషధారణలు ఆకట్టుకొన్నాయి. ప్రధానోపాధ్యాయిని అరుణకుమారి, ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్, శ్రీనివాసరావు, కుటుంబరావు, కిషోర్ బాబు, పద్మ పాల్గొన్నారు. బాపట్లలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో తహసీల్దార్ సలీమా, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి.సి.సాయిబాబు పాల్గొన్నారు.

బాపట్ల: గిడుగు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

చుండూరు: భువన విజయం స్కిట్ వేసిన విద్యార్థులతో డీఈవో శ్రీనివాససింగ్

జంపని ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులకు సత్కారం

భట్టిప్రోలు.. వేషధారణ విద్యార్థులతో ఉపాధ్యాయులు

అద్దె భవనంలోకి పోలీస్‌స్టేషన్ తరలింపు

అడవులదీవి (నిజాంపట్నం), న్యూస్‌టుడే: అడవులదీవి పోలీస్ స్టేషన్ భవనం శిథిలమై పెచ్చులూడి పడుతోంది. దీంతో పోలీస్ స్టేషన్‌ను అడవులదీవి-వీరంకిపాలెం రోడ్డులో ఎస్‌కే సుభాని ఇంటిని అద్దెకు తీసుకుని, అక్కడకు తరలిస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ శనివారం తెలిపారు. ప్రస్తుతం ఉన్న భవనం శిథిలమై కార్యకలాపాల నిర్వహణ కష్టతరంగా మారిందన్నారు. సమస్యను జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన అనుమతితో దీన్ని మారుస్తున్నట్లు చెప్పారు. ప్రజలు గమనించాలని కోరారు.

నేటి నుంచి కనకదుర్గమ్మ ఉత్సవాలు

నిజాంపట్నం, న్యూస్‌టుడే: నిజాంపట్నంలో ఏటా శ్రావణ మాసంలో కనకదుర్గమ్మ ఉత్సవాలు నిర్వహిస్తారు. రెండు రోజుల పాటు జరిగే వేడుకలను మత్స్యకారులు తమ చేపల వేటకు విరామం ప్రకటించి, ఉత్సవాలు జరపడం ఏళ్లుగా కొనసాగుతోంది. ఆదివారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేస్తారు. రెండోరోజు వన భోజనాలు ఏర్పాటు చేసుకుంటారు. సోమవారం అమ్మవారికి మొక్కులు తీర్చుకుని పూజలు చేస్తారు. ఆది, సోమవారాలు చేపల వేటకు వెళ్లరు. జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించి బోట్ల యజమానులు, కార్మికుల మధ్య ఆర్థిక లావాదేవీలు చూసుకుంటారు. తిరిగి బుధవారం నుంచి వేటకు పయనం అవుతామని కార్మికులు తెలిపారు.

సమస్యలు పరిష్కరించండి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ఆర్టీసీ డిపో గ్యారేజీ ఎదుట శనివారం విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, గ్రాట్యూటీ వెంటనే పరిష్కరించాలన్నారు. మరిన్ని సమస్యలు పరిష్కరించాలన్నారు. నాయకులు గంగాధరరావు, ఆంజనేయులు, శంకరరావు, రామస్వామి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

అమృతలూరు: తాళ్లచెరువు కూడలి వద్ద గత నెల 27న జరిగిన రోడ్డు ప్రమాదానికి సంబంధించి శనివారం కేసు నమోదు చేశారు. ఇంటూరుకు చెందిన జయరాజ్ బైక్‌పై చెరుకుపల్లి వెళుతున్నారు. మార్గమధ్యలో టాటా ఏస్ ఢీకొట్టింది. క్షతగాత్రుని భార్య నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రం తెలిపారు.

తపాలా కార్యాలయంలో చోరీకి యత్నం

అప్పికట్ల (బాపట్ల టౌన్): అప్పికట్ల తపాలా కార్యాలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని చోరీకి ప్రయత్నించాడు. తలుపు గొళ్లెం తొలగించి, లోపలకు ప్రవేశించాడు. నగదు ఉంచే పెట్టెను తీసి చూడగా అందులో నగదు లేకపోవడంతో దొంగ వెళ్లిపోయాడు. కార్యాలయంలో కంప్యూటర్, రికార్డులు, ఇతర వస్తువులు ఏమీ తీసుకెళ్లలేదని కార్యాలయ ఉద్యోగి కిరణ్ తెలిపారు. ఈ విషయంపై రూరల్ ఎస్సై అలేఖ్యకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆమె పరిశీలించారు.

చేనేత సమస్యలపై పోరాటానికి మద్దతివ్వండి

రాజోలు (చెరుకుపల్లి గ్రామీణ): రాష్ట్రంలో చేనేత రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 2న మంగళగిరిలో తలపెట్టిన సదస్సును నేత కార్మికులు విజయవంతం చేయాలని రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నేత గొట్టిముక్కల బాలాజీ అన్నారు. శనివారం మండలంలోని రాజోలు, చెరుకుపల్లి, కనగాల గ్రామాల్లో ఆయన నేతలతో కలిసి సమావేశాలు నిర్వహించారు. ఈ సదస్సు ద్వారా సమస్యల పరిష్కారానికి ఒక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. చేనేత కార్మికులు, నేతలు, వివిధ సంఘాల్లో పనిచేసిన మాజీ అధ్యక్షులు, ప్రముఖులు, మేధావులు పాల్గొని తమ సలహాలు, సూచనలు అందించాలని విజ్ఞప్తి చేశారు. నేతలు మురుగుడు సత్యనారాయణ, మర్రివాడ వెంకట్రావు, కె.శివ రామకృష్ణ, వరప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షేమం-అభివృద్ధి తెదేపాకే సాధ్యం

బావాజీపాలెం (నిజాంపట్నం), న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని బావాజీపాలెం తెదేపా అధ్యక్షుడు జిలాని అన్నారు. ఇంటింటికీ తెదేపాలో భాగంగా శనివారం బావాజీపాలెంలో పర్యటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు రబ్బాని, కాటూరి, శ్రీరామమూర్తి, సుబ్రహ్మణ్యం, వీరయ్య, రఫి, గాలి రాజు న్నారు.

తాగునీటికి ఇబ్బంది రాకుండా చర్యలు

కర్లపాలెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ వై.వనజ అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ సభ్యుడు తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ఎఫ్‌సీఐ గిడ్డంగుల నుంచి చుట్టుపక్కల గ్రామాల ఇళ్లల్లోకి పురుగులు వస్తున్నాయని, రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

శ్రీవారి శాంతి కల్యాణం

నగరం, న్యూస్‌టుడే: నగరం, జిల్లేపల్లి గ్రామాల్లోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి శాంతి కల్యాణ వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. పురోహితులు శాస్త్రోక్తంగా శ్రీవారి శాంతి కల్యాణం చేశారు. జంజనం హేమ శంకరరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఏడుగురు జూదరుల పట్టివేత

కర్లపాలెం, బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: కర్లపాలెంలోని ఒక లాడ్జీలో జూదం ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ. 40,200 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రవీంద్ర తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

(c) eenadu

చీరాల

• చీరాల • పర్చూరు

కోదండరామ ఆలయ వార్షికోత్సవం

కోలలపూడి(మార్టూరు), న్యూస్‌టుడే: మండలంలోని సీతాసమేత కోదండ రాముడి ఆలయ వార్షికోత్సవ వేడుకలు శనివారం కమనీయంగా సాగాయి. స్వామివారి ఆలయ 14వ వార్షికోత్సవం సందర్భంగా తెల్లవారుజాము నుంచే స్వామివకి విశేష అర్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి, భక్తులకు దర్శనం కల్పించారు. తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ సూరగాని గంగారావు పర్యవేక్షణ చేశారు.

విశేష అలంకరణలో స్వామివారు..

మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడాకారుడికి సత్కారం

ఉమామహేశ్వరావును సత్కరిస్తున్న కళాశాల ప్రతినిధులు

వేటపాలెం, న్యూస్‌టుడే: ఇటీవల థాయిలాండ్ లో జరిగిన వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ లో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్న గాత్రం ఉమామహేశ్వరరావుని సన్మానించారు. జాతీయ క్రీడా దినోత్సవం, హకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించి శనివారం బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాలలో ఉమామహేశ్వరరావుని ఘనంగా సత్కరించారు. ఈయన కళాశాల పూర్వ విద్యార్థి కావడం గమనార్హం. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చల్లా వాసుదేవరరావు, ప్రధానాచార్యుడు గంగాధర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల: 9154846713 వేటపాలెం: 8008574099
చీరాల గ్రామీణ: 6309994673 పర్చూరు: 9063144743
మార్టూరు: 8008574106 ఇంకొల్లు: 8008574102
చినగంజాం: 8008574103

-రామన్నపేట(వేటపాలెం), న్యూస్‌టుడే:
? బాపయ్యనగర్ రెండో లైను చివర వీధి దీపం వారం రోజులుగా వెలగడం లేదు. రాత్రులు ఇబ్బందిగా ఉంది.
- రాజారావు, స్థానికుడు ✔ వెంటనే సిబ్బందిని పంపి పరిశీలించి బాగు చేయిస్తాం. **- సంపత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, రామన్నపేట**

ప్రభుదేవా కాలనీ (చినగంజాం), న్యూస్‌టుడే:
? చినగంజాం పంచాయతీ పరిధి ప్రభుదేవా కాలనీలోని వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రులు ఇబ్బందిగా మారింది. తగిన చర్యలు తీసుకుని సమస్య పరిష్కరించండి. **- శ్రీను, స్థానికుడు,** ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రెండు రోజుల్లో వీధి దీపాల సమస్య పరిష్కరిస్తాం.
- దాసరి సుధీర్‌కుమార్, గ్రామ కార్యదర్శి, చినగంజాం

రోడ్లపై మురుగు.. రాకపోకలకు ఇబ్బందులు

వైకుంఠపురం (చీరాల), న్యూస్‌టుడే:

అభివృద్ధి పేరుతో ప్రణాళిక లేకుండా రహదారులు నిర్మించారు. దీంతో మురుగు కాలువలు పూడుకుపోయి మురుగు మొత్తం రహదార్లపైనే ప్రవహిస్తోంది. ఇంట్లోకి వెళ్లాలన్నా, బయటకు రావాలన్నా మురుగు నుంచి రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలల తరబడి ఇదే పరిస్థితి ఉన్నా పట్టించుకునే వారు కరవయ్యారు.

వైకుంఠపురంలో ఉండలేం..

వైకుంఠపురం యానాది కాలనీలో రహదార్లు మురుగు కాలువలను తలపిస్తున్నాయి. వెళ్లే దారి లేక ఇళ్ల చుట్టూ మురుగు నిలిచిపోతున్నాయి. దీంతో ఈగలు, దోమలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్తవారు ఒక్క నిమిషమైనా ఉండలేరు. పురపాలిక సంఘం కౌన్సిలర్ల పదవీకాలం చివర్లో అన్ని వార్డుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించారు.

ఏయే ప్రాంతాల్లో..

జాలమ్మగుడి రోడ్డు, యానాది సంఘం, తూర్పు కాపుల బజారు తదితర చోట్ల ఎత్తుగా ఉన్న దండుబాటను అనుసంధానం చేస్తూ కొన్ని మీటర్ల పరిధిలో రహదార్లు నిర్మించారు. ఇంతవరకు బాగానే ఉంది. కానీ ఇవి నిర్మించే సమయంలో అధికార్లు ప్రణాళిక బద్ధంగా వ్యవహరించలేదు. నిధులు కేటాయించిన మేరకు రహదారి నిర్మించి అలాగే వదిలేశారు. మురుగును ప్రధాన కాలువకు తీసుకెళ్లే అంతర్గత కాలువలను పట్టించుకోలేదు. ఫలితంగా కాలువలు పూర్తిగా పూడుకుపోయాయి. దీంతో మురుగు మొత్తం రోడ్లపైనే పారుతోంది. ఫలితంగా ఆ ప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇళ్ల మధ్య నిలిచిపోయి..

పూడిక తీయరు.. పనులు పూర్తిచేయరు

ఇంట్లోకి రావాలంటే మురుగు దాటాలి..

ఇంట్లోకి వెళ్లాలంటే మురుగు దాటి వెళ్లాల్సి వస్తోంది. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో మురుగు కాలువలు పనులు చేపట్టారు. ఇక వర్షాలు పడితే తమ పరిస్థితి ఏంటంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న కాలువల నిర్మాణాలు పూర్తిచేయాలని కోరుతున్నారు. ఈ విషయమై డీఈ రఘురాంను వివరణ కోరగా.. ఈ ప్రాంతంలో మిగిలిన పనుల కోసం రూ.30లక్షలతో టెండర్లు పిలిచామన్నారు. పనులు ప్రారంభించాల్సి ఉంది. త్వరలోనే ఈ ప్రక్రియ చేపడతామన్నారు.

పర్చూరు ప్రాంత ప్రజల దాహార్తి తీర్చండి

14వ రోజు దీక్షలో రైతులు

పర్చూరు(మార్టూరు), న్యూస్‌టుడే: పర్చూరు ప్రాంత ప్రజల సాగు, తాగునీటి ఇబ్బందులు తొలిగించేందుకు గుంటూర్ ఛానల్‌ని పొడిగించాలంటూ నల్లమడ రైతు సంఘం నేత కొల్లా రాజమోహనరావు కోరారు. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల అని ఇందుకోసం జిల్లా ఉన్నతాధికారులు భూ సేకరణకు గెజిట్ నోటీస్‌ని వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. శనివారం పర్చూరు బొమ్మల కూడలిలో పలు గ్రామాల రైతులతో కలిసి నిరాహార దీక్ష పాల్గొన్నారు. పర్చూరు, కారంచేడు, యద్దనపూడి మండలాల్లోని 50 గ్రామాల ప్రజలకు సాగు, తాగునీటి అవసరాలు ఈ ఛానల్ పొడిగింపు ద్వారా ఇబ్బందులు తొలగుతాయన్నారు. 14వ రోజు దీక్షలో రైతులు శేషయ్య, శ్రీనివాసరావు, పేతురు, డేవిడ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. వీరికి వైకాపా నియోజకవర్గ బాధ్యుడు గాదె మధుసూదనరెడ్డి సంఘీభావం తెలిపారు.

వైకాపా హయాంలో నిధులు కేటాయించకనే సమస్యలు

ఇసుకదర్శి(మార్టూరు), న్యూస్‌టుడే: వైకాపా హయాంలో గుంటూరు ఛానల్ పొడిగింపు కోసం నిధులు కేటాయించక పోవడంతోనే ప్రభుత్వం భూసేకరణ కోసం ఇచ్చిన నోటిఫికేషన్ గడువు ముగిసిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. శనివారం ఇసుకదర్శి క్యాంపు కార్యాలయంలో గంటూరు ఛానల్‌కి సంబంధించిన మ్యాప్‌ని పరిశీలించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఈ ప్రక్రియ ఊపందుకుందన్నారు. గుంటూరు జిల్లాలో అలైన్‌మెంట్‌కు సంబంధించిన గ్రామాల్లో విడుదలైన నోటిఫికేషన్‌తో పనులకు అడ్డు తొలగిందన్నారు. పర్చూరు నియోజకవర్గంలో భూసేకరణలో కొంత జాప్యం నెలకొందన్నారు. సీఎం చంద్రబాబు, రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్ సహకారంతో పనుల్లో వేగవంతం చేస్తామన్నారు.

వలపర్లలో ఇంటింటికి తెదేపా కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి

ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

వలపర్ల(మార్టూరు), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం మండలంలోని వలపర్లలో ఇంటింటికి తెదేపా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులను కలిసి రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమ పథకాల అమలును వివరించారు. ఆయన వెంట తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పేదల సంజీవని సీఎం సహాయ నిధి

లబ్ధిదారుకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు పేదల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. పేదల ఆరోగ్యానికి సంజీవని సీఎం సహాయ నిధి అని కొనియాడారు. సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.64లక్షల చెక్కులను 110 మంది లబ్ధిదారులకు అందజేశారు. సీఎం సహాయ నిధి ద్వారా ఇప్పటి వరకు నియోజకవర్గంలో 1142 మందికి రూ.10.47కోట్లు అందజేసినట్లు తెలిపారు. కార్పొరేట్ వైద్యం చేయించుకోవడానికి పేదలకు ఈ నగదు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కె.జనార్దన్, మాజీ మునిసిపల్ ఛైర్మన్ ఎం.సాంబశివరావు, సురేష్, పురుషోత్తం, లలితకుమారి, కూటమి నాయకులు పాల్గొన్నారు. ★ శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించిన తొలి ప్రైవేటు రాకెట్ ప్రయోగంలో చీరాలకు చెందిన యువకుడు సభ్యుడిగా ఉండటం అభినందనీయమని ఎమ్మెల్యే తనను కలిసిన రాజేష్‌ని అభినందించారు.

తాగునీటి అవసరాలకే వినియోగించాలి

కూచినపూడి(నిజాంపట్నం): మండలంలోని ప్రజల తాగునీటి అవసరాల కోసం జలవనరుల శాఖ అధికారులు కూచినపూడి పంట కాల్వకు నీటిని విడుదల చేయనున్నారని సాగు నీటి సంఘం అధ్యక్షుడు రాగం కల్యాణ్ తెలిపారు. శనివారం ఆయన కూచినపూడిలో విలేకర్లతో మాట్లాడుతూ రైతులు తొందరపడి నాట్లు వేయవద్దని సూచించారు. కూచినపూడి, బొర్రావారిపాలెం, ప్రజ్ఞం తాగునీటి చెరువులు నింపేందుకే అధికారులు కాల్వకు నీరు విడుదల చేస్తున్నారన్నారు. రైతులు సహకరించాలని కోరారు.

కొడవలివారిపాలెంలో గిడుగు రామ్మూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

వేటపాలెంలో..

చీరాలలో తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న శ్రీవివేకానంద సేవాసమితి ప్రతినిధులు

చిన్నప్పటి నుంచే తెలుగుపై పట్టు సాధించాలి

కారంచేడు(మార్టూరు), చీరాల, చీరాల గ్రామీణం, వేటపాలెం, చినగంజాం, న్యూస్‌టుడే: తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవాలను పురస్కరించుకుని జిల్లాలోని పలుచోట్ల ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈపూరుపాలెం జడ్పీ బాలికోన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రతినిధి కుర్రా రామారావు, విశ్రాంత శాస్త్రవేత్త అందె మురళీ వర ప్రసాద్ మాట్లాడారు. బాలలు తమ మాతృభాష తెలుగుపై మంచి పట్టు సాధించి ఉన్నతంగా ఎదగాలన్నారు. చీరాలలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామూర్తి చిత్రపటానికి నివాళులు అర్పించారు. చినగంజాం జడ్పీ పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి, ఇంకొల్లు ఆదర్శ పాఠశాలలో విజయభాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈపూరుపాలెం జడ్పీ బాలికోన్నత పాఠశాలలో మాట్లాడుతున్న కుర్రా రామారావు

ప్రథమ చికిత్సపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న తాహసీల్దార్ గీపీకృష్ణ

చీరాల, న్యూస్‌టుడే: ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండటం అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగపడుతుందని తహసీల్దార్ గోపీకృష్ణ తెలిపారు. రెడ్‌క్రాస్ చీరాల శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రథమ చికిత్స, సీపీఆర్‌పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రోటరీ కమ్యూనిటీ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన వారికి తహసీల్దార్ ధ్రువపత్రాలు అందజేసి మాట్లాడారు. రెడ్‌క్రాస్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో వైద్యపరమైన ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించటం ఎంతో అవసరమన్నారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ బూదరాజు శశికిరణ్, జిల్లా సమన్వయకర్త పి.శ్రీమన్నారాయణ, ఉపాధ్యక్షురాలు తేజస్వి, కార్యదర్శి ప్రసాద్, పూర్ణచంద్రరావు, విజయభాస్కర్, తడవర్తి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

సర్, స్థానిక సంస్థల ఎన్నికలపై కలెక్టరు సమీక్ష

జాబితాను ఓటరు సమక్షంలో పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: రానున్న పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లతో పాటు ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై జిల్లా కలెక్టరు వినోద్‌కుమార్ శనివారం రాత్రి వేటపాలెం రెవెన్యూ కార్యాలయం నుంచి జిల్లాలోని సంబంధిత అధికారులతో వీక్షణా సమావేశాన్ని నిర్వహించారు. సర్‌లో భాగంగా ఆదివారం ప్రతి పోలింగ్ బూత్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితాతో మ్యాపింగ్, నోటీసులు జారీ, విచారణలు, ఫారం-6, 7, 8 దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించారు. ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశానికి జేసీ భావన, డీఆర్వో లవన్న, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, డీపీవో, మున్సిపల్ కమిషనర్లు, ప్లానింగ్ కార్యదర్శులు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

మరమ్మతులు ఎప్పుడో?

చీరాల మండలం రామకృష్ణాపురం నుంచి లక్ష్మీపురం వెళ్లే ప్రధాన రహదారి అడుగడుగునా గుంతలమయంగా మారింది. ముఖ్యంగా కుందేరు చప్టా నుంచి చీరాల - వేటపాలెం ప్రధాన రహదారి అనుసంధానం వరకు పలు చోట్ల అధ్వానంగా మారింది. వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాత్కాలిక మరమ్మతులు చేస్తూ అధికారులు మమ అనిపిస్తున్నారు. శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. **-పేరాల, న్యూస్‌టుడే**

ఆహ్లాదం.. మనసంతా ఉల్లాసం

వాడరేవులో స్నానాలు చేస్తున్న పర్యాటకులు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ఎల్ నినో ప్రభావంతో ఎండలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ఒకటే ఉక్కపోత.. ఈ నేపథ్యంలో సాయంత్రం వేళ గడిపేందుకు ఇతర ప్రాంతాల పర్యాటకులతో పాటు స్థానికులు రామాపురం, వాడరేవు తీరానికి పోటెత్తుతున్నారు. సెలవు రోజులు కావడంతో కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడిపేందుకు హైదరాబాద్, గుంటూరు, చిలకలూరిపేట, నరసరావుపేట, తెనాలి, సత్తెనపల్లి ప్రాంతాల నుంచి ఉద్యోగులు, వ్యాపారులు రావడంతో సందడి నెలకొంది. బీచ్‌లో స్నానాలు చేస్తూ మరో పక్క ఆటలు ఆడుకుంటూ యువత, చిన్నారులు సరదాగా గడుపుతున్నారు. స్నానాలు చేసిన వారు ఒడ్డున ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో గొడుగుల కింద రిలాక్స్ కుర్చీలు ఉండడంతో అక్కడే సేద తీరుతున్నారు.

ఉచిత వైద్య పరీక్షలు

రోగికి కంటి పరీక్ష చేస్తూ..

తాటిపర్తివారిపాలెం (ఇంకొల్లు), న్యూస్‌టుడే: ఇంకొల్లు మండలం, తాటిపర్తివారిపాలెం పోలేరమ్మ గుడి వద్ద ఒంగోలు కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం కంటి, క్యాన్సర్, సాధారణ వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామపెద్ద గాదె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 200మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ రామాంజనేయులు, ఆప్తమెట్రిక్స్ స్వాతి వైద్య పరీక్షలు చేశారు. రోగ నిర్ధారణ జరిగిన 60 మంది రోగులకు ఒంగోలు కిమ్స్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్, ఈసీహెచ్‌ఎస్, రైలే, ఎఫ్‌సీఐ కార్డుల ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని ఆస్పత్రి సీనియర్ ఎగ్జిక్యూటివ్ షేక్‌రఫీ తెలిపారు.

ప్రతి దరఖాస్తు సమగ్రంగా పరిశీలించాలి

బాపట్ల, న్యూస్‌టుడే: సర్ ప్రక్రియలో ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి విచారించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. సర్ కోసం నూతనంగా నియమితులైన ఏఆర్వోలకు కలెక్టరేట్లో శనివారం రాత్రి నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. అభ్యంతరాల స్వీకరణలో నమోదైన అర్జీలను సెప్టెంబరు పదిలోగా విచారించాలని సూచించారు. 2002 ఓటర్ల జాబితా, ప్రస్తుత సర్ ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేర్లను ఓటర్లు ఎన్నికల సంఘం వెబ్‌సైట్లలో పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే ఎన్నికల సంఘం హెల్ప్‌లైన్ 1950కు కాల్ చేయాలని సూచించారు. ఆన్‌లైన్లో ఓటర్ల జాబితాలో తమ, కుటుంబ సభ్యుల పేర్లు పరిశీలించుకోవచ్చన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేకపోయినా, చిరునామా, పేరు, ఇంటి పేరులో తప్పులు ఉంటే ఎన్నికల అధికారులను సంప్రదించి ఈసీ నిబంధనల ప్రకారం దరఖాస్తులు, అభ్యంతరాలు సమర్పించాలని చెప్పారు.

దుమ్ముదారి.. దమ్ము చేస్తోంది!

కళ్లలో పడుతోంది పట్టించుకోండి

దేశాయిపేట (వేటపాలెం), న్యూస్‌టుడే: 'ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా పది నెలలు కిందట' రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఆ తరువాత ఏమైందో తెలియదు అసంపూర్తిగా వదిలేశారు. దీంతో ఈ మార్గంలో వెళ్లే వాహనాలు, ప్రయాణికులు, వాహనచోదకులపై ముందు వెళ్తుండగా దుమ్ము మొత్తం వారిపై పడుతోంది. తీవ్ర ఇబ్బందులతో పాటు కళ్లలో దుమ్ము పడటంతో ప్రమాదాలకు గురవుతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎక్కడి నుంచి ఎక్కడికి..

చీరాల-ఒంగోలు రోడ్డు నుంచి దేశాయిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వరకు రహదారి నిర్మాణానికి పది నెలల కిందట చిప్స్‌తో కలిసిన సిమెంట్ పొడి పోసి చదును చేశారు. అంతే తరువాత దీని గురించి ఇంజినీరింగ్ అధికారులు పట్టించుకోలేదు. ఫలితంగా రోడ్డుపై వాహనాలు వెళ్తున్నప్పుడు, గాలిదుమారం సమయాల్లో దుమ్ములేస్తోంది. నిత్యం ఈ రహదారిలో ఐటీఐ కాలనీ, సిలోన్ కాలనీలకు ఆయా ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు.

❖ దీంతో పాటు ప్రతినెలా 20వ తేదీ నుంచి చీరాల, వేటపాలెం మండలాల్లో ఉన్న రేషన్ దుకాణాలకు నిత్యావసర సరకులు సరఫరా చేశారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ దారిలో రూ.3లక్షలతో సిమెంట్ పొడి తెచ్చి పోసి నిర్లక్ష్యంగా వదిలేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి పనులు పూర్తి చేయాలని స్థానికులు, వాహనచోదకులు, కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సిమెంట్ పొడి పోసి వదిలేసిన రహదారి

పంచాయతీ నిధులతో...

దేశాయిపేట పంచాయతీ నిధులతోనే అక్కడ మెటల్, సిమెంట్ పొడి వేశాం. తరువాత పక్కాగా సీసీ రోడ్డు నిర్మించాలని అనుకున్నాం. ఇంతలో నిధుల సమస్య ఏర్పడింది. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుని వాహనచోదకులు, ప్రయాణికులకు ఇబ్బది లేకుండా చూస్తాం.

- టి.వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో

ఆటోను ఢీకొట్టిన పొక్లెయిన్

ఒకరు మృతి.. మరొకరికి గాయాలు

చీరాల అర్బన్: ఆటోను పొక్లెయిన్ ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతిచెందగా మరొకరికి గాయాలయ్యాయి. చీరాల ప్రసాద్ థియేటర్ సమీపంలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వేటపాలెం నుంచి చీరాల వస్తున్న ఆటోని రోడ్డుపై పొక్లెయిన్ ఢీకొట్టింది. దీంతో డ్రైవరు సీటు పక్కన కూర్చున్న దేశాయిపేట పంచాయతీ నవజ్యోతి యానాది కాలనీకి చెందిన షేక్‌షమీమ్(56)కి తీవ్ర గాయాలు కావడంతో ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లగా మృతిచెందాడు. డ్రైవరు సురేష్‌కి స్వల్ప గాయాలయ్యాయి. 1వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మహిళ పట్ల అసభ్య ప్రవర్తన

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని జవహర్‌నగర్‌లో ఉంటున్న మహిళ పట్ల ఆ పక్కనే నివాసం ఉంటున్న నల్లబ్బాయి అనే వ్యక్తి చేయి పట్టుకుని అసభ్యంగా మాట్లాడినట్లు బాధితురాలు ఒకటో పట్టణ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై నాగరాజు తెలిపారు.

శ్మశాన భూములను పరిశీలించిన సర్వే బృందం

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: చీరాల మండలం తోటవారిపాలెంలో శ్మశాన భూములు, పిండాల దిబ్బలను శనివారం మండల సర్వేయర్ల బృందం పరిశీలించింది. గ్రామానికి చెందిన శ్మశాన భూములు ఆక్రమణలకు గురైనా అధికారులు పట్టించుకోవడం లేదంటూ గ్రామస్థులు ధర్నా చేయడానికి సిద్ధం అయ్యారు. దీంతో రెవెన్యూ అధికారులు అప్రమత్తం అయ్యారు. తహసీల్దార్ గోపీకృష్ణ ఆదేశాల మేరకు.. మండల సర్వేయర్ బసవాచారి తన బృందంతో గ్రామంలోని రెండు శ్మశానాలు, రెండు పిండం దిబ్బలను పరిశీలించారు. దీనికి సంబంధించి దాదాపు 20 మంది రైతులకు నోటీసులు జారీ చేసిన అనంతరం సర్వే చేపడతామని తెలిపారు. అధికారులు నుంచి కదలిక వచ్చిన నేపథ్యంలో గ్రామస్థులు తమ నిరసనను వాయిదా వేసుకున్నారు. పంచాయతీ నిధులతో చుట్టు ప్రహరీ లేక ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.

శిక్షణతో విద్యార్థులకు మెరుగైన బోధన

నాగలక్ష్మి

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలల సముదాయ సమావేశం కాంప్లెక్స్ ఛైర్మన్ జి.శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చినగంజాం ఎంఈవో-1 జేవీ నాగలక్ష్మి మాట్లాడుతూ.. శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. ఇంకొల్లు, చినగంజాం మండలాల పరిధిలోని పలు పాఠశాలలకు చెందిన 36 మంది ఆంగ్ల, హిందీ ఉపాధ్యాయులు సమావేశంలో పాల్గొన్నారు.

నేడు పర్చూరులో సమావేశం

పర్చూరు(మార్టూరు), న్యూస్‌టుడే: నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రాజమోహనరావు తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ర.భ.శాఖ కార్యాలయం వద్ద సమావేశం ఉంటుందన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్య

గన్నవరం(యద్దనపూడి), న్యూస్‌టుడే: గ్రామీణ విద్యార్థులకు మెరుగైన బోధన అందించి ఉన్నతికి ఎదిగేలా తోడ్పడాలని ఎంఈవో చిలుకూరి గోపి కోరారు. మండలంలోని గన్నవరం పాఠశాలలో నిర్వహించిన సముదాయ సమావేశానికి శనివారం హాజరైన గోపి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. సులువైన రీతిన బోధన సాగించి బాలల్లో మంచి ఫలితాలను రాబట్టాలన్నారు.

వేధిస్తున్న బస్సుల కొరత

పర్చూరు బస్టాండ్‌లో వేచి ఉన్న ప్రయాణికులు

పర్చూరు(మార్టూరు), న్యూస్‌టుడే: పర్చూరు-ఇంకొల్లు మార్గంలో బస్సుల కొరత వేధిస్తోందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రయాణించే సర్వీసు నిలిచిపోవడంతో గంటలపాటు వాహనం కోసం తిప్పలు పడాల్సి వస్తోందన్నారు. శనివారం సాయంత్రం 4 గంటలకు పర్చూరు నుంచి ఇంకొల్లు ప్రయాణించే బస్సు రాక 6.30 గంటల వరకు అక్కడే వేచి ఉన్నట్లు ఆరోపించారు. చేసేది లేక కొంతమంది ప్రైవేటు వాహనాలను ఆశ్రయించడంతో అధిక ఛార్జీలు వసూలు చేశారని చెప్పారు. ఉన్నతాధికారులు స్పందించి సకాలంలో బస్సులను నడపాలని కోరుతున్నారు.

సర్ నోటీసులపై అధికారుల పరిశీలన

పర్చూరు(మార్టూరు), న్యూస్‌టుడే: సర్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లకు అందజేసిన నోటీసులపై శనివారం తహసీల్దార్ బ్రహ్మయ్య పోలింగ్ కేంద్రాల వద్ద ధ్రువపత్రాలు పరిశీలించారు. నోటీసులు అందుకున్న వారి పత్రాలు పరిశీలించి సరైన ధ్రువపత్రాలను స్వీకరించాలని బీఎల్‌వోలకు సూచించారు. అర్హులందరూ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని కోరారు. ఆదివారం ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీఆర్వో యార్లగడ్డ శ్రీనివాసరావు ఉన్నారు.

ఆక్వా రైతు ఇంటిపై ఇనుప రాడ్లతో దాడి

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ఓ ఇంటిపై గుర్తుతెలియని వ్యక్తులు ఇనుపరాడ్లతో బీభత్సం సృష్టించారు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల్లో నమోదయ్యాయి. వివరాల్లోకి వెళితే.. కొత్తపేటలో చుండూరి లక్ష్మీనారాయణ ఆక్వా రైతు ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి ఇద్దరు వ్యక్తులు ముఖాలకు మాస్క్‌లు ధరించి ఇనుప రాడ్లతో ఇంటి ప్రహరీ గేటు తీసుకుని లోపలికి వెళ్లి కాలింగ్ బెల్ కొట్టారు. ఆ సమయంలో లక్ష్మీనారాయణ భార్య, కుమారుడు రామకృష్ణ మాత్రమే ఉన్నారు. ఎంతకీ తలుపు తీయకపోవడంతో కిటికీ అద్దాలు, పూలకుండీలను పగులగొట్టారు. పక్కనే ఉన్న కారును ధ్వంసం చేసి వెళ్లిపోయారు. దీనిపై రెండో పట్టణ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేయగా ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శశికుమార్ చెప్పారు.

దాడిని ఖండించిన ఆమంచి

ఆక్వా రైతు ఇంటిపై దుండగులు దాడి చేయడాన్ని మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ తీవ్రంగా ఖండించారు. బాధితుడి ఇంటిని పరిశీలించారు. ఇటీవల నియోజకవర్గంలో జరుగుతున్న వరుస ఘటనలు.. శాంతి భద్రతలు లోపించాయనే దానికి నిదర్శనమన్నారు. పోలీసుశాఖలో కొందరి వల్ల ఆ శాఖకు చెడ్డపేరు వస్తోందని, జిల్లా పోలీసు యంత్రాంగం చీరాలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

ప్రాథమిక విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది

బొబ్బేపల్లిలో మాట్లాడుతున్న ఎంఈవో నాయక్

బొబ్బేపల్లి, ద్రోణాదుల, కోలలపూడి(మార్టూరు), న్యూస్‌టుడే: గ్రామీణ విద్యా ఉన్నతికి రాష్ట్ర విద్యాశాఖ చూపుతున్న ప్రత్యేక శ్రద్ధతో ఈ ఏడాది ప్రాథమిక విద్యార్థుల సంఖ్య పాఠశాలల్లో గణనీయంగా పెరిగిందని ఎంఈవో వస్రాం నాయక్ తెలిపారు. మండలంలోని బొబ్బేపల్లి, ద్రోణాదుల, కోలలపూడిలో శనివారం నిర్వహించిన పాఠశాల సముదాయ సమావేశాలను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. బాలలకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు.

చేనేత సమస్యలపై పోరాటానికి మద్దతివ్వండి

రాజోలు (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: రాష్ట్రంలో చేనేత రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 2న మంగళగిరిలో తలపెట్టిన సదస్సును నేత కార్మికులు విజయవంతం చేయాలని రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నేత బాలాజీ అన్నారు. శనివారం మండలంలోని రాజోలు, చెరుకుపల్లి, కనగాల గ్రామాల్లో నేతలతో కలిసి సమావేశాలు నిర్వహించారు.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ కొండముది బాబు వెంకటేశ్వరావు గారు
HM, KYNM ZPHS, కొణిదెన, బల్లికురవ (మం)
గత 37 సం॥లుగా ఉపాధ్యాయవృత్తినే దైవంగా భావించి ఎంతోమంది జీవితాలలో చదువు అనే దీపాన్ని వెలిగించి వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసి ది. 31-08-2026న పదవీ విరమణ చేయుచున్న
శ్రీ కొండముది బాబు వెంకటేశ్వరరావు గారికి హార్దిక శుభాకాంక్షలు
మీ భావి జీవితం సుఖసంతోషాలతో ఆరోగ్యైశ్వర్యాలతో సాగాలని ఆకాంక్షిస్తూ...
ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్య కమిటీ, KYNM ZPHS, కొణిదెన, బల్లికురవ (మం)

(c) eenadu

aha@eenadu.in

ఆహా! .. ఏమి రుచి

పనీర్‌తో పసందైన రుచులు

పనీర్ రుచిగా ఉండటమే కాదు.. మంచి పోషకాహారం కూడా. దీంతో దమ్ పనీర్, చిల్లీ పనీర్ వంటి కూరలు, టిక్కా, పకోడీ, సమోసా లాంటి చిరుతిళ్లు, ఖీర్, సందేశ్ లాంటి స్వీట్లు.. ఇలా బోల్డన్ని రకాల వంటకాలు చేసుకోవచ్చు. మీ కోసం పనీర్‌తో కొన్ని ప్రత్యేక రెసిపీలు..

పనీర్ చమ్ చమ్

కావలసినవి: పనీర్- 250 గ్రా, కొబ్బరి తురుము- అర కప్పు, మైదా, రవ్వ- స్పూన్ చొప్పున, పంచదార- 2 కప్పులు, నీళ్లు- 5 కప్పులు, యాలకుల పొడి- అర స్పూన్, కుంకుమపువ్వు- కొద్దిగా, పాలు- 2 టేబుల్ స్పూన్లు, పిస్తా, బాదంపప్పు పలుకులు- 2 టేబుల్ స్పూన్ల చొప్పున

తయారీ: గోరువెచ్చని పాలలో కుంకుమపువ్వు వేసి నానబెట్టాలి. పనీర్‌ను తుంచి మెత్తగా గ్రైండ్ చేయాలి. అందులో మైదా, రవ్వ వేసి మళ్లీ మళ్లీ కలిపి.. మెత్తగా అయ్యాక.. కోలగా ఆకృతులు చేయాలి. వెడల్పాటి గిన్నెలో పంచదార, కొన్ని నీళ్లు, యాలకుల పొడి వేసి మరిగించాలి. ఈ పాకంలో పనీర్ చమ్ చమ్‌లు వేసి ఉడికించాలి. పావుగంట తర్వాత కుంకుమపువ్వు కలిపిన పాలు జతచేయాలి. మరో ఐదు నిమిషాలు ఉడికించి, సెగ తీసేయాలి. ఒక గంట అలా ఉంచితే.. పాకాన్ని పీల్చుకుంటాయి. ఇప్పుడు పాకం లోంచి తీసి.. కొబ్బరి తురుములో దొర్లించాలి. పైన సన్నగా తరిగిన డ్రైఫ్రూట్స్ చల్లితే.. నోరూరించే 'పనీర్ చమ్ చమ్' సిద్ధం.

బ్రెడ్ రోల్స్

కావలసినవి: పనీర్- 200 గ్రా, బ్రెడ్ స్లైసులు- 12, ఉల్లి తరుగు, కొత్తిమీర- గుప్పెడు, అల్లం తరుగు, పచ్చిమిర్చి ముద్ద, నిమ్మరసం- స్పూన్ చొప్పున, కారం, గరం మసాలా, మిరియాల పొడి, చాట్ మసాలా- అర స్పూన్ చొప్పున, ఉప్పు- తగినంత, మొక్కజొన్న పిండి- 2 టేబుల్ స్పూన్లు, నూనె- వేయించడానికి సరిపడా

తయారీ: వెడల్పాటి గిన్నెలో తురిమిన పనీర్, ఉల్లి, పచ్చిమిర్చి, అల్లం, కారం, గరం మసాలా, చాట్ మసాలా, మిరియాల పొడి, ఉప్పు, నిమ్మరసం, కొత్తిమీర వేసి కలపాలి. ఈ మిశ్రమంతో పొడవుగా రోల్స్ చేసుకోవాలి. మొక్కజొన్న పిండిలో రెండు టేబుల్ స్పూన్ల నీళ్లు పోసి కలిపి ఉంచాలి. బ్రెడ్ స్లైసుల అంచులను తొలగించాలి. ఒక్కో స్లైస్‌ను నీళ్లలో ముంచి, వెంటనే తీసేయాలి. దాని మధ్యలో పనీర్ ఫిల్లింగ్‌ను ఉంచి, చాపలా చుట్టి, అంచులను మూసేయాలి. వీటిని మొక్కజొన్న పిండిలో ముంచి తీసి, కాగుతున్న నూనెలో వేయిస్తే.. 'పనీర్ బ్రెడ్ రోల్స్' రెడీ.

పనీర్ చీజ్ బాల్స్

కావలసినవి: పనీర్- 200 గ్రా, చీజ్- 100 గ్రా, ఉప్పు- రుచికి తగినంత, బంగాళదుంపలు- రెండు, మొక్కజొన్న పిండి- మూడు టేబుల్ స్పూన్లు, బ్రెడ్ పౌడర్- అర కప్పు, పచ్చిమిర్చి- రెండు, కొత్తిమీర తరుగు- గుప్పెడు, అల్లం తురుము- స్పూన్, చాట్ మసాలా, కారం, మిరియాల పొడి, గరం మసాలా- అర స్పూన్ చొప్పున, నూనె- వేయించడానికి సరిపడా

తయారీ: ముందుగా పనీర్, చీజ్‌లను తురిమి సిద్ధంగా ఉంచాలి. బంగాళదుంపలను ఉడికించి, మెత్తగా మెదపాలి. అందులో పనీర్, పచ్చిమిర్చి, కొత్తిమీర, అల్లం తురుము, చాట్ మసాలా, కారం, ఉప్పు, మిరియాల పొడి, గరం మసాలా, ఒక స్పూన్ మొక్కజొన్న పిండి వేసి కలపాలి. ఈ మిశ్రమంతో చిన్న రొట్టెల్లా చేయాలి. వాటి మధ్యలో తగినంత చీజ్ ఉంచి, అంచులు మూసేసి, బంతిలా చేయాలి. మిగిలిన మొక్కజొన్న పిండిలో కొద్దిగా నీళ్లు పోసి కలపాలి. పనీర్ బాల్స్‌ను మొదట కార్న్‌ఫ్లోర్ పేస్ట్‌లో ముంచి, తర్వాత బ్రెడ్ పొడిలో దొర్లించి, ఫ్రిజ్‌లో ఉంచాలి. పావుగంట తర్వాత కాగుతున్న నూనెలో వేయిస్తే సరిపోతుంది.

షెఫ్ స్పెషల్

ఇంట్లోనే చికెన్ ప్రొటీన్ చిప్స్

గుడ్డు, చికెన్ కలయికతో తయారయ్యే ప్రొటీన్ చిప్స్ ఎంతో రుచిగా ఉంటాయి. సాధారణ పెనంపైనే సులువుగా, వేగంగా వీటిని చేసుకోవచ్చు. కరకరలాడే స్నాక్స్ ఇష్టపడేవారికి ఇది బెస్ట్ ఛాయిస్!

కావలసినవి: చికెన్ బ్రెస్ట్ పీస్- 300 గ్రా, గుడ్లు- 2, కారం, ఉల్లి, మిరియాల పొడులు- స్పూన్ చొప్పున, ఉప్పు- తగినంత, ఆలివ్ నూనె- 2 స్పూన్లు

తయారీ: చికెన్ ముక్కలను కడిగి, తడి లేకుండా తుడవాలి. వాటిని జార్‌లో వేసి.. గుడ్డుసొన, కారం, ఉప్పు, ఉల్లి, మిరియాల పొడులు జతచేసి మెత్తటి పేస్ట్‌లా అయ్యే వరకూ గ్రైండ్ చేయాలి. దాన్ని పైపింగ్ బ్యాగ్‌లోకి తీసుకోవాలి. స్టవ్ మీద దోశల పెనం వేడయ్యాక.. నూనె వేసి, పెనం అంతటా పరచుకునేలా చేయాలి. ఇప్పుడు చికెన్ మిశ్రమాన్ని సన్నగా, బలపాల్లా ఒత్తుకోవాలి. అంటే.. అవి చూడటానికి కుర్‌కురే స్టిక్స్‌లా ఉండాలి. మందంగా ఉంటే.. సరిగ్గా ఉడకవు, లోపల పచ్చిగా ఉంటుంది. కాబట్టి వీలైనంత సన్నగా ఒత్తుకోవాలి. వాటిని తక్కువ సెగ మీద అటూ ఇటూ కదిలిస్తూ.. బంగారు రంగులోకి మారే వరకూ ఉంచి, తీసేయాలి. ఇక కరకరలాడే, చికెన్ ప్రొటీన్ చిప్స్‌ను తిని ఆనందించడమే తరువాయి.

బ్యాచిలర్స్ కిచెన్

బ్రెడ్ బిర్యానీ చేసేశా!

ఆదివారం సాయంత్రం.. ఆకలి దంచేస్తోంది. బయటికెళ్లి తిందామంటే మా జేబుల్లో చిల్లర తప్ప పెద్ద నోట్లేమీ లేవు. ఫ్రిజ్ తెరిచి చూస్తే నాలుగు బ్రెడ్ ముక్కలు, కొంచెం పెరుగు ఉన్నాయంతే. 'వీటితో ఏం చేయగలంరా? ఇవాళ మనం ఆకలితో పోయేట్టే ఉన్నాం' రూమ్మేట్ పవన్ నిరాశగా అన్నాడు. 'బ్రెడ్ బజ్జీ చేద్దాం' అన్నాన్నేను. అందరి ముఖాలూ వెలిగిపోయాయి. వెంటనే రంగంలోకి దిగిపోయా. ముందుగా శనగపిండిలో కొంచెం నీళ్లు పోసి కలిపా. బ్రెడ్‌ని ముక్కలుగా కట్ చేసి పిండిలో ముంచి, నూనెలో వేశా. అవి ఎంచక్కా వేగుతుంటే.. నా రూమ్మేట్స్ ఆనందంతో ఈలలేశారు. 'ఆకలికి ఆగలేకపోతున్నా.. రెండు నా ప్లేటులో వేసెయ్‌రా!' అన్నాడు శేఖర్. 'ఆగు.. అసలు సినిమా ఇంకా ఉంది' అని.. మరో కడాయిలో ఉల్లి, మిర్చి, టొమాటో ముక్కలు, మసాలాలు వేసి గ్రేవీ తయారుచేశా. అందులో బ్రెడ్ బజ్జీలు వేసి, కొత్తిమీర చల్లి సెగ తీసేశా. అప్పటికే పవన్, శేఖర్ ప్లేట్లు పట్టుకొని రెడీగా ఉన్నారు. వేయగానే ఆబగా తిని.. 'టేస్ట్ అదిరిపోయిందిరా' అన్నారు. నా ఛాతీ ఉప్పొంగిపోయింది, నవ్వి కాలరెగరేశా. 'ఒరేయ్ షెఫ్పూ! నిన్నటి లాంటిదే మళ్లీ చేసిపెట్టరా' అంటూ మర్నాడు తయారయ్యారు. ఈసారి రెట్టించిన ఉత్సాహంతో.. మరింత వెరైటీగా బ్రెడ్‌తో బిర్యానీ చేశా. ఇక మావాళ్లు.. నన్ను పొగడ్తలతో ముంచేయడమే కాదు.. కాలేజీలోనూ నా గురించి గొప్పలు చెప్పారు. వాళ్లు నాకు 'బ్యాచిలర్ షెఫ్' అని బిరుదిచ్చేసి, మా రూమ్‌ని చాట్‌భండార్‌గా మార్చేశారు.

– కమలాకర్, కరీంనగర్

పాఠక వంట

సాయంత్రం వేళ వేడివేడి చిరుతిండి కావాలనిపిస్తుంది. అందుకోసం.. తరచూ తినే ఆలూ బజ్జీ, ఉల్లి పకోడీ లాంటివి కాకుండా కొంచెం భిన్నంగా ఉండాలంటే.. 'చామాకు వడలు' చేసేయండి. ఇవెంతో రుచిగా ఉండి, అందరికీ నచ్చేస్తాయి.

నోరూరించే చామాకు వడలు

పాఠక వంట

కావలసినవి: చామాకులు- 6, శనగపిండి- కప్పు, బియ్యప్పిండి- 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు- తగినంత, అల్లం వెల్లుల్లి ముద్ద, కారం, జీలకర్ర, ధనియాల పొడులు- స్పూన్ చొప్పున, నువ్వులు- 2 స్పూన్లు, ఇంగువ- చిటికెడు, నూనె- వేయించడానికి సరిపడా

తయారీ: చామాకులను కడిగి, తొడిమెలు తీసేయాలి. వెనుక భాగంలో ఎత్తుగా కనిపిస్తున్న మధ్యలోని ఈనెను చాకుతో కోసి.. చదునుగా ఉండేట్లు చేయాలి. ఆకులు మరీ పెద్దగా ఉంటే సగానికి తుంచాలి. శనగపిండిలో బియ్యప్పిండి, ఉప్పు, వెల్లుల్లి ముద్ద, కారం, జీలకర్ర, ధనియాల పొడులు, ఇంగువ వేసి.. కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ పిండి కలపాలి. పిండి గట్టిగా ఉండాలి. వెడల్పాటి పళ్లెంలో చామాకును ఉంచి.. తగినంత పిండిని సమంగా పూసి, నువ్వులు చల్లాలి. దాని మీద మరో ఆకు ఉంచి అలాగే చేయాలి. అలా ఒకదాని మీద ఒకటి చొప్పున అన్నీ అయ్యాక.. గట్టిగా చాపలా చుట్టాలి. ఈ రోల్స్‌ను సుమారు పావుగంట సేపు ఆవిరి మీద ఉడికించాలి. చల్లారాక.. ముక్కలుగా కట్‌చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. నోరూరించే చిరుతిండి తయారైపోతుంది.

– సంగీతా మైస్కర్, హైదరాబాద్

మజారే.. మటన్ కారంపొడి!

కూరలెన్ని ఉన్నా.. రోటిపచ్చడి, కారప్పొడుల స్థానం ప్రత్యేకమైంది. పల్లీకారం, నువ్వుల కారం లాంటివి కాకుండా.. మటన్ కారంపొడి ఉందనుకోండి.. మజా వస్తుంది కదూ! ఇంకెందుకాలస్యం.. చేసేయండి మరి.

కావలసినవి: బోన్‌లెస్ మటన్- పావు కిలో, ఎండుమిర్చి- 20 (కారం తక్కువ తినేవారు 2 తగ్గించవచ్చు), ధనియాలు- రెండు టేబుల్ స్పూన్లు, జీలకర్ర- టేబుల్ స్పూన్, మిరియాలు- అర స్పూన్, వెల్లుల్లి రెబ్బలు- 15, కరివేపాకు- రెండు రెమ్మలు, ఉప్పు - రుచికి తగినంత, పసుపు- పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ: మాంసం ముక్కల్లో కొన్ని నీళ్లు, పసుపు, ఉప్పు జతచేసి కుక్కర్‌లో 5 విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. ఆవిరి పోయి, మూత తీశాక ముక్కల్లో నీరుంటే.. పూర్తిగా ఇగిరిపోయే వరకూ సన్న సెగ మీదుంచాలి. ఆ ముక్కలను నూనెలో వేయించాలి. ముక్కలు బాగా వేగి, ముదురు రంగులోకి మారితేనే కారంపొడి ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. ప్యాన్‌లో కొద్దిగా నూనె వేసి.. ధనియాలు, జీలకర్ర, మిరియాలు, ఎండుమిర్చి, కరివేపాకు, వెల్లుల్లి రెబ్బలను దోరగా వేయించి చల్లార్చుకోవాలి. ముందుగా ధనియాలు, జీలకర్ర, మిరియాలను గ్రైండ్ చేయాలి. అందులో ఎండుమిర్చి, కరివేపాకు, వెల్లుల్లి రెబ్బలు చేర్చి పొడి చేయాలి. చివరగా ఉప్పు, మటన్ ముక్కలను జతచేసి, మిక్సీని ఆన్ చేస్తూ, ఆపుతూ.. కొంచెం బరకగా ఉండేలా గ్రైండ్ చేయాలి. అంతే.. ఎంతో రుచిగా ఉండే మటన్ కారంపొడి తయారైపోతుంది. దీన్ని తడి లేని డబ్బాలో భద్రపరిస్తే.. రెండు వారాలు నిల్వ ఉంటుంది.

– వెంకటలక్ష్మి, హైదరాబాద్

డీఎస్సీ విజేతలకు ప్రభుత్వమే రక్షణ కవచం

నవ్య కుటుంబ సభ్యులతో అనగాని మంత్రి సత్యప్రసాద్

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ చేస్తున్న కుట్రలను తిప్పి కొడతామని, డీఎస్సీ విజేతలకు కూటమి ప్రభుత్వమే రక్షణ కవచమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మెగా డీఎస్సీ నియామకాలపై ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలతో మనోవేదనకు గురవుతున్న విజేతల్లో ధైర్యం నింపేందుకు ఇటీవల రేపల్లెలో ఆయన పర్యటించారు. ఉద్యోగాలు సాధించిన సుధీర్, ఫాసియాబేగం, లావణ్య, నవ్య తదితరుల ఇళ్లకు వెళ్లి ధైర్యం చెప్పారు. డీఎస్సీలో ఉద్యోగం కోసం పడిన కష్టాన్ని, అసత్య ప్రచారాలతో పడుతున్న ఆవేదనను అడిగి తెలుసుకున్నారు. కేవలం రాజకీయ లబ్ధికోసం కష్టపడి ఉద్యోగం పొందిన నిరుపేదల ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా గొడ్డలి పార్టీ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. లంచాలకు తావులేకుండా అర్హత ఆధారంగానే పేద ప్రతిభావంతులకు ఉద్యోగాలు దక్కాయని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ నాయకుల అబద్ధాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉద్యోగాలు సాధించిన వారిని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేశ్ రక్షణ కవచంలా నిలిచి కాపాడుకుంటారని చెప్పారు.

దోమల నివారణ చర్యలు అవసరం

బాపట్ల, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి డెంగీ, మలేరియా ఇతర వ్యాధులు ప్రబలకుండా చూడాలని డీఎంవో నాగార్జునరావు అన్నారు. పట్టణంలోని రైలుపేట ఆరోగ్య కేంద్రం, సచివాలయాన్ని ఆయన సందర్శించారు. కీటక జనిత వ్యాధుల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించారు. డీఎంవో మాట్లాడుతూ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పురపాలక సిబ్బందితో కలిసి దోమల నివారణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా జ్వరాల కేసులు నమోదైతే వెంటనే వైద్యాధికారులకు తెలియజేసి, శిబిరాలు ఏర్పాటు చేయించాలన్నారు. జ్వర పీడితులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. సబ్ యూనిట్ అధికారి షకీల్ పాల్గొన్నారు.

సర్ క్లెయిమ్‌లు పారదర్శకంగా పరిష్కారం

మాట్లాడుతున్న జిల్లా ఎలక్టోరల్ పరిశీలకుడు కన్నబాబు, వేదికపై కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో వచ్చిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరిస్తున్నట్లు జిల్లా ఎలక్టోరల్ పరిశీలకుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ కె.కన్నబాబు తెలిపారు. కలెక్టరేట్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు సర్ ప్రక్రియ గడువును ఎన్నికల సంఘం పొడిగించిందన్నారు. సెప్టెంబరు నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించనున్నట్లు చెప్పారు. అక్టోబరు 3న తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తామన్నారు. రాజకీయ పార్టీలకు సర్ ప్రక్రియపై పూర్తి సమాచారం అందించామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఓ బీఎల్‌ఏను నియమించుకోవాలని సూచించారు. దీనివల్ల ప్రక్రియలో పారదర్శకత, అభ్యంతరాలను వేగంగా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. సర్ ప్రజాస్వామిక ప్రక్రియ అని, ఎక్కడా పొరపాటు జరగకుండా రాజకీయ పార్టీలు చూసుకోవటానికి వీలుంటుందన్నారు. అందరికీ ముసాయిదా ఓటర్ల జాబితా ఇచ్చామన్నారు. అర్హులందరి పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేలా, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్న లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఆదివారం బీఎల్వోలు అందుబాటులో ఉండి ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తారని, ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తారని చెప్పారు. నో మ్యాపింగ్‌కు సంబంధించి నోటీసులు జారీ చేసిన వారి వద్ద నుంచి సంబంధిత పత్రాలు సేకరించి, విచారిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన చోట బీఎల్‌ఏలను నియమించి ప్రక్రియ సజావుగా సాగటానికి తోడ్పాటు ఇవ్వాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈసీఐ నిబంధనల మేరకు ప్రతి దశలో పూర్తి పారదర్శకతతో సర్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు వివరించారు. కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ సర్‌కు ముందు జిల్లాలో 10,50,605 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. మరణాలు, గైర్హాజరు, మార్పులకు సంబంధించి 1,10,216 మందిని జాబితా నుంచి తొలగించినట్లు చెప్పారు. ముసాయిదా జాబితాలో 9,40,389 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. జిల్లాలో గతంలో 1212 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ప్రస్తుతం అదనంగా 155 ఏర్పాటు చేసినట్లు వివరించారు. వీటితో కలిపి మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 1367కు పెరిగాయన్నారు. సర్‌లో భాగంగా జిల్లాలో 1,59,116 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసి ఇప్పటి వరకు 58,065 మందిని విచారించినట్లు తెలిపారు. ఆర్డీవోలు హరికుమార్, నరసింహారావు, శ్రీదేవి, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, పర్యవేక్షకులు షఫి, రాజకీయ పార్టీల నేతలు ఫరీద్‌మస్తాన్, మాల్యాద్రి, రామకృష్ణ, గంగయ్య, బాలనారాయణ, రాజారావు, మాధవి, బాలాజీరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఈ శ్రావణ మాసంలో మీ ఈనాడు పెళ్లిపందిరితో... సంతోషకరమైన పెళ్లిళ్లకు శ్రీకారం!

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **కమ్మ కుల అవివాహిత** వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (30 ఆదివారం, ఆగస్టు 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **92475 20500 & 95501 28306** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

నోట్: ఈ శ్రావణమాసంలో ప్రతి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నమోదుతో ★ ఒక నెల ప్రొఫైల్ హైలైటర్ (మీ ప్రొఫైల్‌ను ఎక్కువ మంది చూసుకునే అవకాశం) ★ అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్ట్‌లు (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం)

వేట పడవలకు ప్రత్యేక రంగు

బాపట్ల, న్యూస్‌టుడే: సముద్రంలో చేపల వేట సాగిస్తున్న జిల్లాకు చెందిన 2,883 పడవలకు భద్రత దృష్ట్యా ప్రత్యేక కలర్ కోడింగ్ ఇవ్వాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కోస్తా తీర ప్రాంత భద్రతపై కలెక్టరేట్లో శనివారం రాత్రి నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రక్రియను నెల రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. సముద్రంలో వేట సాగించే మత్స్యకారులందరికీ బయోమెట్రిక్ గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. వేటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా గుర్తింపు కార్డు వెంట తీసుకెళ్లాలని సూచించారు. సూర్యలంక, నిజాంపట్నం బీచ్‌ల వద్ద పారిశుద్ధ్యం మెరుగుదలకు కార్మికులను నియమిస్తామన్నారు. జిల్లాలోని సముద్ర తీరంలో ఏ ప్రాంతానికి చెందిన వేట పడవలు చొరబడుతున్నాయో తెలియడం లేదన్నారు. కలర్ కోడింగ్ ద్వారా వీటిని నియంత్రించాలన్నారు. ఉగ్రవాదులు, చొరబాటుదారుల నియంత్రణకు మెరైన్ పోలీసుల సూచనలను తక్షణమే పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. వేట పడవలకు ట్రాన్స్‌పాండర్ యంత్రాలు అమర్చాలన్నారు. ప్రస్తుతం 1100 పడవలకు మాత్రమే బిగించారని, మిగిలిన 1783 పడవలకు అమర్చాలన్నారు. వీటిపై కేంద్రానికి నివేదిక పంపుతామని తెలిపారు. బీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గజ ఈతగాళ్లకు లైఫ్‌జాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. పర్యాటకుల భద్రత కోసం ప్రత్యేకంగా పోలీసు బృందాలను నియమించాలని, వాచ్ టవర్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నిజాంపట్నం బీచ్ హార్బర్ రోడ్డును విస్తరించి, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. మెరైన్ డీఎస్పీ బాలిరెడ్డి, కోస్ట్ గార్డ్ కమాండెంట్ సంకేత్ కుమార్, అధికారి కిరణ్‌కుమార్, మత్స్యశాఖ జేడీ శ్రీనివాసనాయక్, డీఎఫ్‌వో సౌజన్య, నార్కోటిక్ సెంట్రల్ బ్యూరో అధికారి శరత్‌కుమార్ పాల్గొన్నారు.

కబడ్డీ అండర్-23 పురుషుల విభాగంలో రెండో స్థానం సాధించిన బాపట్ల జట్టు

వాలీబాల్ అండర్-23 మహిళా విభాగంలో ద్వితీయ స్థానం సాధించిన బాపట్ల జట్టు

ఖోఖో విజేతలుగా బాపట్ల జిల్లా జట్లు

ఈనాడు, చిత్తూరు, న్యూస్‌టుడే, తిరుపతి క్రీడలు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమరావతి చాంపియన్ షిప్ పోటీలు అంగరంగ వైభవంగా ముగిశాయి. శనివారం కబడ్డీ, హాకీ, ఖోఖో, వాలీబాల్, బాస్కెట్‌బాల్ క్రీడల ఫైనల్ పోటీలు నిర్వహించారు. విజేతలకు అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కొల్లు రవీంద్ర, శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్, తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు బహుమతులు అందజేశారు.

ఖోఖో అండర్-17 బాలురు, అండర్-23 పురుషుల విభాగాల్లో మొదటి స్థానం సాధించిన బాపట్ల జట్లు

మాతృభాషాభివృద్ధితోనే రాష్ట్రం ముందంజ

సత్కారం అందుకున్న మాల్యాద్రి రావు, శ్రీరాములు

బాపట్ల అర్బన్, న్యూస్‌టుడే: మాతృభాషాభివృద్ధి ద్వారానే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని బాపట్ల జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు తిమ్మన శ్యామ్ సుందర్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా గ్రంథాలయంలో శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విమర్శకుడు, రచయిత లక్కాకుల వెంకటరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దక్షిణాదిలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు భాషాభివృద్ధి వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 11వ శతాబ్దం వరకు ఒకే లిపితో కొనసాగిన తెలుగు, కన్నడ భాషల మధ్య ప్రస్తుతం ఈ వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కర్ణాటక ప్రభుత్వం కన్నడ భాషాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ప్రాముఖ్యతనిస్తుండటమే అక్కడ భాషాభివృద్ధికి ప్రధాన కారణమని తెలిపారు. ప్రాథమిక విద్య నుంచే పిల్లలకు తెలుగుపై సరైన అవగాహన కల్పిస్తే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆయన సూచించారు. తెలుగు అకాడమీ, తెలుగు సారస్వత పరిషత్తులను వెంటనే పునరుద్ధరించి, వాటికి తగిన నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కవి సమ్మేళనంలో కవులు ఎం.మాల్యాద్రిరావు, సంగాని శ్రీరాములను సత్కరించారు. గ్రంథాలయ అధికారి శివాజీ గణేషన్, సోలాసం వీరాంజనేయులు, షేక్ బాబావలి పాల్గొన్నారు.

ఈవీఎంల గోదాం వద్ద పటిష్ఠ భద్రత

బాపట్ల: ఈవీఎంలు భద్రపరిచిన గోదాముల వద్ద పటిష్ఠ భద్రత ఉండాలని కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. ఏఎంసీ ఆవరణలోని ఈవీఎంల గోదామును ఆయన శనివారం తనిఖీ చేశారు. గతంలో వేసిన సీల్ పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో హరి కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షఫి, తహసీల్దారు సలీమా పాల్గొన్నారు.

అగ్గిపెట్టె వివాదం.. వ్యక్తి హత్య



యోహాన్ (పాత చిత్రం)

విలపిస్తున్న యోహాన్ భార్య బుజ్జి, పక్కన కుమారుడు చంటి

వేమూరు, న్యూస్‌టుడే: మద్యం మత్తులో అగ్గిపెట్టె కోసం రేగిన వివాదం.. ఓ వ్యక్తి హత్యకు దారితీసింది.. తద్వారా అతడి కుటుంబం రోడ్డునపడింది.. భార్య దివ్యాంగురాలు.. కుమారుడికి అనారోగ్యం.. ఇదీ బాపట్ల జిల్లా వేమూరు మండలం వెల్లబాడులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఈపూరి యోహాన్(46) వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తుంటారని చెప్పారు. అతనికి భార్య బుజ్జి, కుమారుడు చంటి ఉన్నారన్నారు. శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన సీహెచ్.చరణ్‌తేజ రోడ్డుపై వెళుతూ యోహాన్‌కు ఎదురుపడి, పొగ తాగడానికి అగ్గిపెట్టె అడిగాడని చెప్పారు. ఇద్దరూ మద్యం మత్తులో ఉండటంతో ఈ విషయంపై వారిద్దరి మధ్య వివాదం జరిగిందన్నారు. ఒకొరినొకరు రాళ్లు విసురుకోగా, స్థానికులు వారిద్దరికీ సర్ది ఇళ్లకు పంపారని వివరించారు. అయినా ఆగకుండా మరోసారి వివాదానికి దిగి, చరణ్‌తేజ సమీపంలోని తన ఇంట్లో నుంచి కత్తి తీసుకొచ్చి యోహాన్ వీపుపై బలంగా పొడిచాడని పోలీసులు తెలిపారు. దీంతో యోహాన్ సొమ్మసిల్లి పడిపోవడంతో ఇరుగుపొరుగు వారు వైద్య సేవల నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారని వెల్లడించారు. అక్కడ అతన్ని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారన్నారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి, శవపంచనామా నిర్వహించి, మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు సీఐ అఫీజ్‌బాషా, ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

రోడ్డునపడిన కుటుంబం: యోహాన్ భార్య బుజ్జి చెవిటి, మూగ. కుమారుడు చంటి చిన్నతనం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వారికి ఆసరాగా ఉన్న యోహాన్ హత్యకు గురికావడంతో వారు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సంఘటన చూసిన స్థానికులు సైతం కంటతడి పెట్టారు.

91.9FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 – ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 – ఉ. 9
రాశి వాసి	ఉ. 9 – ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 – మ. 2
ఈవారం అతిథి	మ. 2 – సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 – రా. 7
#హ్యాష్‌టాగ్	రా. 7 – రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 – తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

(c) eenadu